నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 26-2-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 181 పేజీలు: 4 వెల: రూ.1/-

రాజ్యసభ ఖాళీలకు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ నుంచి 2సీట్లకు ఎన్నిక

మార్చి 6న నోటిఫికేషన్ .....26న ఎన్నికలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): రాజ్యసభలో ఖాళీ అవుతున్న సీట్లను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించింది. మార్చి 6న నోటిఫికేషన్ విడుదల చేసి.. మార్చి 26న ఎన్నికలు జరపాలని సీఈసీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాల్లోని 55 సీట్లకు ఎన్నిక నిర్వహించనున్నట్లు సీఈసీ తెలిపింది. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లకు ఎన్నిక జరగనుంది. తెలంగాణకు చెందిన రాజ్యసభ సభ్యులు కేపీపీ రామచంద్రరావు, గరికపాటి మోహనరావుల పదవికాలం ఏప్రిల్‌లో ముగియనుంది. దాంతో ఆ రెండు స్థానాలకు ఎన్నిక జరగనుంది. ఎంపీ కేశవరావు ఏపీ కోటాలో ఎన్నికయ్యారు. ఆయన పదవికాలం కూడా ఏప్రిల్‌లోనే ముగియనుంది. ఇక ఏపీలో నాలుగు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. అక్కడి నుంచి సుబ్బరామిరెడ్డి, సీతారావమ్మల పదవీకాలం ముగియనుంది.

రాజధాని ఢిల్లీలో హై అలర్ట్

సిఎఎ ఆందోళనల నేపథ్యంలో భారీ భద్రత

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఢిల్లీ పర్యటన నేపథ్యంలో కేంద్ర ఇంటలిజెన్స్ చేసిన హెచ్చరికలతో ఢిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. పౌరసత్వ సవరణ చట్టానికి(సీఏఏ) వ్యతిరేకంగా సోమవారం అల్లర్లు జరిగిన దృష్ట్యా ఢిల్లీ పోలీసులు మంగళవారం భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఢిల్లీలో అల్లర్లు జరిగిన నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ రాజ్ ఘాట్‌కు వెళ్లే మార్గంలో భద్రతా ఏర్పాట్లను ఢిల్లీ పోలీసులు, ఇంటలిజెన్స్ బ్రాంచ్ అధికారులు, స్పెషల్ సెల్ అధికారులు అమెరికా సీక్రెట్ సర్వీసు అధికారులతో సమీక్షించారు. సోమవారం ఢిల్లీలో జరిగిన అల్లర్లలో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతోపాటు మరో మూడు సంస్థల పాత్ర ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన అల్లర్ల నేపథ్యంలో మంగళవారం ట్రంప్ పర్యటనకు అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ఢిల్లీ అల్లర్లపై ప్రత్యేక నివేదికను పోలీసులు కేంద్ర హోంమంత్రిత్వశాఖకు సమర్పించారు. దేశరాజధాని ఢిల్లీలో పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)ను వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనలు హింసకు దారితీసిన నేపథ్యంలో ఇవి ఇతర ప్రాంతాలకు వ్యాపించే అవకాశాలున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలు నగరాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీని ఆనుకుని వున్న గురుగ్రామ్, అలీగఢ్‌తో పాటు ముంబైలో కూడా ఆందోళనలు చోటుచేసుకున్న తరుణంలో ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. సీఏఏకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన ఆందోళనలు హింసకు దారి తీశాయి. దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ ముంబైలోని మరీన్ డ్రైవ్ వద్ద జనం ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడ గుమిగూడిన ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ముంబై డీసీపీ (జోన్ 1) సంగ్రామ్ సింగ్ మాట్లాడుతూ సాధారణంగా ముంబైలోని ఆజాద్ మైదానంలో నిరసన ప్రదర్శనలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది ఆందోళనకారులు గేట్ వే ఆఫ్ ఇండియా వద్దకు చేరుకోగా, వారిని అడ్డుకున్నామని, దీంతో వారు మరీన్ డ్రైవ్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారన్నారు. దీంతో వారిని శాంతయుతంగా అక్కడి నుంచి తరలించామని తెలిపారు.

ఢిల్లీ అల్లర్ల వెనక ఉన్న వారిని వదిలేది లేదు

ఓ పథకం ప్రకారమే హింసాత్మక ఘటనలకు కుట్ర

అల్ల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం

కెసిఆర్ అండతో రెచ్చిపోతున్న ఓవైసీ

మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ఢిల్లీలో హింసాత్మక చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్న వారి వెనక ఎవరున్నా.. వారిపై చర్యలు తప్పవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి హెచ్చరించారు. దీనివెనక ఉన్నవారిని గుర్తించే పనిలో పడ్డామని అన్నారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ..- ఢిల్లీ ఘటన ఫెయిల్యూర్ కాదని.. ఢిల్లీ పూర్తిగా పోలీసుల కంట్రోల్ లోనే ఉందని తెలిపారు. ఢిల్లీలో హింసకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సీఏఏకు వ్యతిరేకంగా పోటాపోటీ ధర్నాలు చేయాల్సిన అవసరంలేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో పథకం ప్రకారం హింసకు పాల్పడుతున్నారన్నారు. దేశంలోని 130 కోట్ల మంది ప్రజలకు సీఏఏతో ఎలాంటి నష్టం లేదని తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు మత విద్వేషాలతో ప్రజల్ని రెచ్చగొడుతున్నారని..తప్పుడు ప్రచారాన్ని, మాటలను నమ్మొద్దని కోరారు. మేడీ దేశ ప్రతిష్టను పెంచే ప్రయత్నం చేస్తుంటే.. ట్రంప్ వచ్చిన టైంలో ఆందోళనలు చేయడం ఏంటని ప్రశ్నించారు. హింసకు పాల్పడు తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు నెలల నుంచి దర్నాలు చేస్తున్నా కేంద్రం సానుకూలవైఖరిని ప్రదర్శించిందని చెప్పారు. ఇకపై ఎవరినీ ఉపేక్షించేదిలేదని తెలిపారు. కేసీఆర్ అండ చూసుకుని అసదుద్దీన్ రెచ్చిపోతున్నారని.. పులిమీద కేసీఆర్ స్వారీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. లక్షమంది అసదుద్దీన్లు అడ్డుపడినప్పటికీ సీఏఏను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ అండతో ఎంఐఎం నేతలు రెచ్చి పోతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఒవైసీ నోటికి అడ్డూ అదుపు లేకుండా పోతోందన్నారు. ఎంఐఎం, టీఆర్ఎస్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. కుటుంబ పార్టీల పాలనకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని కిషన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు కూడా సీఏఏకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయడం సిగ్గుచేటన్నారు. సీఏఏతో దేశ ప్రజలకు నష్టం లేదని, కావాలనే దీనిపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లేని అంశాలను జోడించి మతపరమైన విద్వేషాలు సృష్టిస్తున్నారని, దేశంలో ఒక పథకం ప్రకారం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సీఏఏతో అక్షరం కూడా నష్టం లేదని, పాకిస్తాన్, బంగ్లాదేశ్ పంపుతారంటూ దిగజారుడు ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని 130 కోట్ల భారతీయులలో ఏ ఒక్కరికైనా నష్టం కలుగుతోందని చూపించాలని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు కూడా ఈ చట్టం వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. మైనార్టీ ప్రజలు తప్పుడు ప్రచారం నమ్మవద్దని హితవు పలికారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలో దేశ ప్రతిష్టను పెంచడానికి కృషి చేస్తున్నారని, ఆర్థిక శక్తిలో భారత దేశం అగ్ర భాగాన ఉండాలని మోదీ కష్ట పడుతున్నారని తెలిపారు. ప్రధాని విజయాలను జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. పాకిస్థాన్‌ను ఏకాకి చేయాలనే భారత్ అమెరికాతో జట్టు కట్టిందని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ట్రంప్ భారత పర్యటనలో ఉండగా ఢిల్లీలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించారని విమర్శించారు. ఒక చేతితో జాతీయ జెండా పట్టుకుని మరో చేతితో రాళ్ళ దాడి చేస్తారా అని ప్రశ్నించారు. ఎవరు హింసకు పాల్పడినా సహించేది లేదని, సంఘ విద్రోహ శక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు నెలలుగా ఉద్యమాలు చేస్తున్నా.. కేంద్ర ప్రభుత్వం సంయమనం పాటిస్తుందన్నారు. ప్రశాంతమైన వాతావరణం దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని, రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని మంత్రి సూచించారు.లక్షమంది ఒవైసీలు అడ్డొచ్చినా సీఏఏను అమలు చేసి తీరతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

నిర్భయ దోషులకు ఉరిపై అనుమానాలు

మరోమారు వాయిదాపడే అవకాశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): నిర్భయ దోషుల కేసు పూటకో మలుపు తిరిగుతోంది. మార్చి 3న పడాల్సిన ఉరిశిక్ష మళ్లీ వాయిదా పడే అవకావం కనిపిస్తుంది. దోషులను విడివిడిగా ఉరి తీయాలంటూ కేంద్ర హోంశాఖ వేసిన పిటిషన్ పై విచారించిన సుప్రీంకోర్టు తీర్పును మార్చి 5కు వాయిదా వేసింది. దీంతో నిర్భయ దోషులను మార్చి 3న ఉరి తీయాలన్న పాటియాల కోర్టు ఆదేశాలకు బ్రేక్ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో రెండు సార్లు డెత్ వారెంట్ ఇచ్చినా.. దోషులు కోర్టులకు వెళ్లడంతో ఉరిశిక్ష వాయిదా పడుతూ వస్తోంది.ఇదిలా ఉంటే విచారణ వాయిదా పడడంపై నిర్భయ తల్లి ఆందోళన వ్యక్తం చేశారు.

యూఎస్ కాన్సులేట్ వద్ద సిపిఐ నిరసన

అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇండియాలో పర్యటించడాన్ని నిరసిస్తూ బేగంపేటలోని అమెరికన్ కాన్సులెట్ కార్యాలయం వద్ద సీపీఐ ఆందోళనకు దిగింది. లోనికి వెళ్లేందుకు యత్నించిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. గో బ్యాక్, గో బ్యాక్ ట్రంప్ అంటూ నినాదాలు చేశారు. రసూల్‌పురా చౌరస్తా దగ్గర సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అమెరికన్ కాన్సులెట్ ఆఫీస్ దగ్గర పోలీసులు భారీగా మోహరించారు.

రాష్ట్రపతి భవన్ వద్ద ట్రంప్ దంపతులకు ఘనస్వాగతం

సైనికదళాల గౌరవ వందనం స్వీకరించిన ట్రంప్

రాజ్‌ఘాట్‌లో మహాత్ముడికి నివాళి..మొక్కను నాటిన దంపతులు

న్యూఢిలీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పర్యటన రెండో రోజు కొనసాగుతుంది. రాష్ట్రపతి భవన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దంపతులకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్న ట్రంప్ దంపతులను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దంపతులు, ప్రధాని నరేంద్ర మోదీ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ట్రంప్ త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్, సీడీఎస్ చీఫ్ బిపిన్ రావత్‌తో పాటు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాధిపతులు, కాన్సులేట్ సభ్యులను ట్రంప్‌కు మోదీ పరిచయం చేశారు. తొలుత రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నాక రెడ్ కార్పెట్ స్వాగతం లభించింది. అంతకుముందే అక్కడికి ఇవాంక దంపతులు చేరుకున్నారు. స్వాత కార్యక్రమం అనంతరం ట్రంప్ దంపతులకు రాష్ట్రపతి కోవింద్ దంపతులు, ప్రధాని మోడీ వీడ్కోలు పలికారు. అక్కడి నుంచి బయలుదేరి ట్రంప్ రాజ్‌ఘాట్ సందర్శించి మహాత్ముడికి నివాళి అర్పించారు. రాజ్ ఘాట్‌ను సందర్శించి అక్కడి విజిటర్స్ బుక్ లో తన సందేశం రాశారు. 'సార్వభౌమ దేశం భారత్‌తో అమెరికా ప్రజలు మరింత బలోపేతమైన బంధాలు కొనసాగిస్తారు. మహాత్మాగాంధీ మహోన్నత దార్శనికతను అమెరికా కూడా అనుసరిస్తుంది. ఇది మాకు దక్కిన అపూర్వమైన గౌరవంగా భావిస్తున్నాను'అంటూ పేర్కొన్నారు. బాపూకు పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించాక అక్కడ మొక్కను నాటారు.

. రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడి సమాధి వద్ద నివాళి అర్పించిన అనంతరం మొక్క నాటిన ట్రంప్ దంపతులు

హైదరాబాద్ హౌజ్ వేదికగా మోడీ,ట్రంప్‌ల చర్చలు

భారత్, అమెరికా మధ్య కీలక వాణిజ్య అవగాహన

రక్షణరంగంలో 3 వేల మిలియన్ డాలర్ల ఒప్పందాలు

భారత్-అమెరికా మైత్రి 21వ శతాబ్దంలోనే కీలక ఘట్టమన్న మోడీ

పాక్ ఉగ్రవాదంపై మండిపడ్డ ట్రంప్ ..

భారత్ పర్యటన ఎంతో తృప్తినిచ్చిందని వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడితో ఫలప్రదమైన చర్చలు జరిగినట్టు హైదరాబాద్ హౌస్ వేదికగా ప్రధాని మోడీ ప్రకటించారు. భారత్, అమెరికా భాగస్వామ్యానికి చెందిన కీలక విషయాలను చర్చించామన్నారు. రక్షణ, భద్రత, ఎనర్జీ, వ్యూహాత్మక భాగస్వామ్యం, వాణిజ్యం, ప్రజల సంబంధాల గురించి మాట్లాడామన్నారు. ఇక రక్షణ రంగంలో భారత్‌కు అమెరికా అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు ట్రంప్. రక్షణ రంగంలో 3 వేల మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందంపై సంతకాలు చేసినట్లు తెలిపారు. రక్షణ రంగంలో భారత్ అభేద్యంగా మారుతుందన్నారు. భారతీయుల ఆదరాభిమానాలు వెలకట్టలేనివన్న ట్రంప్ .. మొతేరా స్టేడియంలో లభించిన అపూర్వ ఆదరణ తనకు ఎప్పటికీ గుర్తుంటుందని చెప్పారు. హైదరాబాద్ హౌస్‌లో మోదీ-ట్రంప్ కీలక చర్చలు జరిపారు. ఆరోగ్యం, ఆయిల్ కార్పొరేషన్లపై మూడు ఒప్పందాలు జరిగాయి. ఇంధనంపై రెండు దేశాల మధ్య 20 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరింది. వాణిజ్య, పెట్టుబడుల ఒప్పందాలపై ఇరుదేశాల అధినేతలు సంతకాలు చేశారు. చర్చల అనంతరం... ట్రంప్-మోదీ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ దేశ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ సతీసమేతంగా భారత్ రావడం ఆనందం కలిగించిందని, గత ఎనిమిది నెలల్లో తానూ, ట్రంప్ 8 సార్లు సమావేశమయ్యామని గుర్తుచేశారు. అమెరికా-భారత్ మధ్య స్నేహ బంధం పెరిగిందని, 21వ శతాబ్దానికి అమెరికా-భారత్ స్నేహం ముఖ్యమైందని చెప్పారు. అమెరికా-భారత్ బంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని, రక్షణ, భద్రత, ఐటీ వంటి అంశాలపై చర్చలు జరిపామని మోదీ వెల్లడించారు. ఉగ్రవాద నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్నామని, డ్రగ్స్‌పైనా నిరంతరం పోరాడుతున్నామని ప్రధాని మోదీ మీడియా సమావేశంలో చెప్పారు.

భారత్-అమెరికా మైత్రి 21వ శతాబ్దంలోనే కీలక ఘట్టమని ఆయన అభివర్ణించారు. ట్రంప్ తాజా పర్యటన ఇరు దేశాల సబంధబూలను మరింత బలోపేతం చేసిందన్నారు. ద్వైపాక్షిక వాణిజ్యానికి సంబంధించి రెండు దేశాల ఆర్థిక మంత్రుల మధ్య ఒక అవగాన కుదిరిందని చెప్పారు. అమెరికాతో ఓ భారీ ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నామని ప్రధాని వెల్లడించారు. అమెరికాకు ఉద్యోగాల కోసం వెళ్లిన భారతీయులు, ఇరు దేశాల మధ్య మెరుగైన సంబంధాలలో కీలక పాత్ర పోషిస్తున్నారి ఆనందం వ్యక్తం చేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ.. భారత్ పర్యటన అద్భుతంగా సాగిందని చెప్పారు. రెండు దేశాల మధ్య ఫలవంతమైన పర్యటనగా ఇది ఉంటుందని, ఈ జ్ఞాపకాలను ఎప్పటికీ మరువలేనని ట్రంప్ తెలిపారు. రక్షణ రంగంలో ఇరుదేశాల మధ్య సహకారం కొనసాగుతుందని, సరిహద్దు ఉగ్రవాదంపై చర్చించు కున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇస్లాం తీవ్రవాదం నుంచి ఇరుదేశాల ప్రజలకు భద్రత కల్పించే అంశంపై చర్చించామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. రక్షణ ఒప్పందాలపై చర్చించామని, 3 బిలియన్ డాలర్ల ఒప్పందం జరిగిందని ట్రంప్ తెలిపారు. అపాచీ, ఎం-16 హెలికాప్టర్ల కొనుగోలు ఒప్పందం జరిగిందని వివరించారు. ఉగ్రవాదం, సైబర్ నేరాలు, చొరబాట్లు ఎక్కువైపోయాయని, 5జీ వైర్‌లెస్ నెట్‌వర్క్‌పై చర్చించుకున్నామని ట్రంప్ తెలిపారు. తాను అధ్యక్షుడిని అయ్యాక భారత్‌తో ఆర్థిక బంధం పెరిగిందని.. భారత్‌తో ఎగుమతులు, దిగుమతులు పెరిగాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. మహాత్మాగాంధీకి నివాళులు అర్పించడం తన జీవితంలో గొప్ప విషయమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అదే విధంగా ప్రపంచంలోనే అత్యద్భుతమైన తాజ్‌మహల్‌ను సందర్శించడం గొప్ప అనుభూతి కలిగించిందని హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఢిల్లీకి చేరుకున్న ట్రంప్ దంపతులు తొలుత రాష్ట్రపతి భవన్‌లో త్రివిధ దళాల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం రాజ్‌ఘాట్‌కు వెళ్లి నివాళులు అర్పించి.. ఆ తర్వాత హైదరాబాద్ హౌజ్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. తనకు అద్భుత స్వాగతం పలికిన ప్రధాని మోదీ, భారత ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారత పర్యటనలో భాగంగా అపాచీ, రోమియో హెలికాప్టర్ల కొనుగోలుతో పాటు.. 3 బిలియన్ డాలర్ల ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా... ఉగ్రవాదాన్ని పెంచి ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌ను భారత గడ్డపై నుంచి ట్రంప్ హెచ్చరించారు. ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు ఐక్యరాజ్యసమితితో కలిసి పనిచేస్తున్నామని... అతివాద ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని ఉమ్మడిగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. అదే విధంగా భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం పూర్తవుతుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంతగా భారత్- అమెరికా సంబంధాలు బలపడ్డాయన్న అగ్రరాజ్య అధ్యక్షుడు.. ఢిల్లీలో ఐరాస డెవలప్‌మెంట్ ఫండ్ శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సహకారం అందిస్తామని తెలిపారు.

ఢిల్లీ హింసాత్మకఘటనలపై అమిత్ షా సమీక్ష

హాజరైన కేజ్రీవాల్ తదితర ప్రముఖులు

మరో నెలరోజులపాటు 144సెక్షన్ పొడిగింపు

సంయమనంతో శాంతిగా ఉండాలన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ఢిల్లీ హింసాత్మకఘటనలపై కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా సమీక్షించారు.ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్, ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌తో కీలక భేటీ నిర్వహించారు. దిల్లీలో నిన్నటి నుంచి జరిగిన హింసలో ఇప్పటివరకు ఓ హెడ్ కానిస్టేబుల్‌తో పాటు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి గాయాల య్యాయి. ఈ నేపథ్యంలో అమిత్ షా నిర్వహించిన ఈ కీలక భేటీలో దిల్లీ పోలీస్ కమిషనర్ అమూల్య పట్నాయక్, కాంగ్రెస్ నేత సుభాష్ చోప్రా, భాజపా నేత మనోజ్ తివారీ తదితరులు పాల్గొన్నారు. హింస చెలరేగిన ప్రాంతాల్లో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. మరోవైపు, హింసాత్మక ప్రదేశాల్లో మరిన్ని పోలీసు బలగాలను మోహరించనున్నట్టు కేంద్ర హోంశాఖ వర్గాలు పేర్కొన్నాయి. బ్రహ్మపురి, చాంద్‌పూర్, కార్వాల్‌నగర్, మౌజ్‌పూర్ సహా పలు ప్రాంతాల్లో పారా మిలటరీ బలగాలను వోహరించనున్నారు. మరోవైపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అనుకూల, వ్యతిరేక వర్గాల మధ్య తలెత్తిన ఘర్షణతో ఈశాన్య దిల్లీలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. పోలీసు బలగాలు వోహరించినా హింసాత్మక ఘటనలు ఇంకా అదుపులోకి రావడంలేదు. మంగళవారం కూడా ఈశాన్య దిల్లీలోని పలు చోట్ల ఆందోళన కారులు రెచ్చిపోయి రాళ్లు రువ్వడంతో మరింత టెన్షన్ వాతావరణం నెలకొంది. హింసాత్మక ఘటనల నేపథ్యంలో విధించిన 144 సెక్షన్‌ను మరో నెల రోజుల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీంతో మార్చి 24 వరకు ఈశాన్య దిల్లీ ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉండనుంది.

హింస ఆగాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారు: కేజ్రీవాల్

ఢిల్లీలో హింస ఆగాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారని సీఎం అరవింద్ కేజీవ్రాల్ అన్నారు. హింసాత్మక ఘటనల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన భేటీ సానుకూలంగా జరిగిందని చెప్పారు. దిల్లీ నగరంలో శాంతి పునరుద్ధరణ జరిగేలా అన్ని రాజకీయ పార్టీలూ చర్యలు తీసుకొనేలా ఈ సమావేశంలో నిర్ణయించినట్టు కేజీవ్రాల్ చెప్పారు. అమిత్ షాతో భేటీకి ముందు మీడియాతో మాట్లాడిన ఆయన.. దిల్లీ సరిహద్దు ప్రాంతాలను మూసివేయాలని ఆయా ప్రాంతాల్లోని ఎమ్మెల్యేలకు సూచించారు. బయటి నుంచి జనం వస్తున్నారనీ.. ఈ నేపథ్యంలో సరిహద్దులను మూసివేసి ఎక్కడివారిని అక్కడ నిలువరించాలన్నారు. ప్రజలు సంయమనంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ ప్రజలు శాంతిని పాటించాలని సీఎం కేజీవ్రాల్ కోరారు. తమ పార్టీ ఎమ్మెల్యేలతో అత్యవసర సమావేశం నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. సీఏఏని వ్యతిరేకిస్తూ నగరంలో జరుగుతున్న అల్లర్ల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈశాన్య ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో అనేక మంది పోలీసులు గాయపడ్డారన్నారు. పౌరులు కూడా గాయపడ్డారు. ఇది దురదృష్టక రమన్నారు. మధ్యాహ్నం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీకానున్నట్లు సీఎం చెప్పారు. ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల సంఖ్యాబలం తక్కువగా ఉన్నట్లు కేజీ తెలిఎారు. గాయపడ్డవారికి వైద్య చికిత్స అందించాలంటూ వైద్యాధికారులకు ఆదేశించినట్లు చెప్పారు. అగ్నిమాపక సిబ్బంది కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈశాన్య ఢిల్లీలోమంగళవారం కూడా

ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలు మిన్నంటాయి. ఉదయం బ్రహ్మపురి ఏరియాలో రాళ్లు రువ్విన సంఘటన జరిగింది. ఆ ప్రాంతాన్ని రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కూంబింగ్ చేస్తోంది. వరుసగా మూడవ రోజు కూడా అల్లర్లు చోటుచేసుకోవడంతో.. ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ తమ ఎమ్మెల్యేలతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బ్రహ్మపురి ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న ఆర్ఏఎఫ్ దళాలకు.. వాడిన బుల్లెట్లు లభించాయి. మరోవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ఢిల్లీ శాంతిభద్రతల అంశంపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన హింసలో ఓ కానిస్టేబుల్‌తో సహా అయిదుగురు చనిపోయారు. అయితే మృతుల సంఖ్య ఏడుకు పెరిగినట్లు తెలుస్తోంది. జఫ్రాబాద్, సీలంపూర్‌లో మహిళలు ధర్నా కొనసాగిస్తున్నారు. అక్కడ ఆరు వారాల నుంచి వాళ్లు సీఏఏకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈశాన్య ఢిల్లీలో పరిస్థితి అదుపులో ఉన్నట్లు డీపీసీ అమూల్య పట్నాయక్ తెలిపారు. అయిదు పింక్ లైన్ మెట్రో స్టేషన్లను ఇవాళ కూడా మూసివేశారు. ఢిల్లీ హింసను బాలీవుడ్ రచయిత జావెద్ అక్తర్ తన ట్విట్టర్‌లో ఖండించారు. ఢిల్లీలో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నట్లు సీఎం కేజీవ్రాల్ కూడా ట్వీట్ చేశారు.

చరిత్రలో నేటినిజం

కం॥ చదువద్దై ఘనుడద్దై చిదుడద్దై
పనిమంతుండై రిజర్వు బ్యాంకు నునడుపన్
జనుల మనంబున నిలువగ
తనరారెడి 'శక్తికాంత దాసు'ను గొలువన్!!

(ఫిబ్రవరి 26 శక్తికాంతదాసు పుట్టినరోజు..)

-రాధశ్రీ

సెల్: 9494481210

బోధన స్థాయి పెంపుదలకు చర్యలు చేపట్టాలి.

నేటినిజం
బుధవారం 26-2-2020

ఒక దీపంతో మరొక దీపాన్ని వెలిగిస్తే వెలిగించిన దీపం వెలుగు తగ్గిపోదు. అలాగే విద్య కూడా అంతే! తామెరిగిన విద్యను మరొకరికి బోధిస్తే తమలోని విజ్ఞానం కరిగిపోదు. మరి నేటి విద్యావిదానాలను పరిగణనలోకి తీసుకుంటే వీధికో పాఠశాల, మండలాల్లో జూనియర్ కళాశాలలు, డిగ్రీకాలేజీలను ఇరుకు భవనాల్లో ఏర్పాటు చేస్తున్నారు. సువిశాల ప్రాంగణాల్లో రూపుదిద్దుకోవాల్సిన విశ్వవిద్యాలయాలు చిన్న చిన్న భవనాల్లో సర్దుకుపోతున్నా సరే ఉపాధ్యాయుల స్థాయిని గుర్తించలేకపోతున్నారు. ఒక ఇంజనీరింగ్ కాలేజీలో కిందటి ఏడాది ఇంజనీరింగ్ పాస్ అయిన విద్యార్థి నేడు అదే కాలేజీలో ఉపాధ్యాయుడు. దేశంలో విద్యావ్యవస్థల దురవస్థ ఇది. పెద్ద పెద్ద డిగ్రీలు(పిజి) పొందినవారు నేరుగా ఉపాధిని పొందలేకపోతున్నారు. విద్యారంగం పూర్తిగా వ్యాపారమైపోయింది. పగ్గాలు పైరవీకారుల హస్తగతమయ్యాయి. సేవాభావంతో పనిచేసే సంస్థలు మచ్చుకైనా కానరావడంలేదు. అంతా విద్యావిధానంలో లోపాలను ఎత్తిచూపడానికి ప్రయత్నించేవారే. వాటిని సరిదిద్దేవారే కరువైపోయారు.

దిద్దుబాటు చర్యల గురించి పాలకులే పట్టించుకోకపోతే ఇక ఆచరించి అమలు చేసేదెవరు? ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో విద్యారంగం అనాథ కాక ఏమవుతుంది? దేశంలో ఒకనాడు విద్యాబోధన పవిత్ర వృత్తి. నేడు ఇది పక్కా వ్యాపారంగా మారిపోయింది. ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు కోట్లమంది విద్యార్థులే వినియోగదారులు. మొత్తంగా విద్యారంగం దేశంలోనే పెద్ద పరిశ్రమగా రూపుదాల్చింది. పరిశ్రమల్లో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల నాణ్యతను పెంపొందిస్తుంటారు.

తరాలు మారినా, విజ్ఞానం పెరిగినా మన చదువులు తాతల కాలం నాటివే. ప్రతి ఏడాది లక్షల సంఖ్యలో పట్టభద్రులను ఉత్పత్తి చేస్తూ పోవడమే తప్ప ఆయా పట్టాల విలువను, నాణ్యతను కాపాడి పెంపొందించాలన్న ధ్యాస చదువుల పరిశ్రమకు లేదు. అయితే ఉన్నత విద్యకు యువత నైపుణ్యాలు ఎందుకూ కొరకాకుండా పోతాయి. భవిష్యత్ యువ భారతదేశానిదేనన్న అంచనాల నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితి మన దేశానికి ప్రమాద ఘంటికే. 2020 నాటికి భారతదేశంలో 20 నుంచి 24 ఏళ్ళ లోపున్న వారి సంఖ్య చైనాకంటే ఎక్కువగా ఉంటుందన్న అంచనా. అంది వస్తున్న ఈ అవకాశాన్ని మన పాలకులు సుశిక్షితులుగా తీర్చిదిద్దుకోవాలి. యువశక్తికి నాణ్యమైన విద్య అందించి దేశాభివృద్ధికి వినియోగించుకోవాలి. దేశంలో ఉన్నత విద్య అనేక రుగ్మతలతో సతమతమవుతోంది. పలితంగా ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు అతి తక్కువ స్థాయిలో ఉంటున్నాయి. ఉన్నత విద్యాధికుల సంఖ్య పెంచుకోవడానికి అసమానతలను అధిగమించాల్సి ఉంటుంది. సామాజిక సమస్యలు, ఆడ, మగ విచక్షణ, పట్టణ, గ్రామీణ తారతమ్యాల వంటి వాటిని తగ్గించడానికి ప్రయత్నించాల్సి ఉంటుంది. ముఖ్యంగా రాష్ట్ర నిధులతో విద్యాసంస్థలను ముందుగా ఆదుకోవాలి. వాటిలో సదుపాయాలను మెరుగు పరచాలి. బోధన స్థాయి పెంపుదలకు చర్యలు చేపట్టాలి. ఇలాంటి పరిస్థితులు లేనందున రాష్ట్రాల్లోని ఉన్నత విద్యాసంస్థల్లో స్థాయికి తగిన బోధన స్థాయి తగ్గిన పరిశోధనలు కనిపిస్తున్నాయి. మరి ఏ ప్రభుత్వం ఏ మేరకు చిత్తశుద్ధి కనపరుస్తాయన్నది గమనించాలి ఇపుడు..!!

నేటినుంచి యాదాద్రి బ్రహ్మోత్సవాలు

ఈయేడు కూడా బాలాలయంలోనే ఉత్సవాల నిర్వహణ

మార్చి4న కళ్యాణోత్సవం.. 5న రథోత్సవం

యదాద్రి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం 26వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి. 26 వ తేదీ నుంచి మార్చి 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ప్రధాన ఆలయ విస్తరణ పనులు జరుగుతుండటంతో ఈ యేడుకూడా బాలాలయం లోనే ఉత్సవాలను నిర్వహిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 28 వ తేదీన అలంకార వేడుకలను నిర్వహిస్తారు. మార్చి 3 వ తేదీన ఎదుర్కోలు, మార్చి 4 వ తేదీన తిరుకల్యాణం, మార్చి 5 వ తేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం, మార్చి 7 వ తేదీన అష్టోత్తర శతఘటాభిషేకంతో వార్షిక బ్రహ్మోత్సవం ముగుస్తుంది. . మార్చి 2 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు యాదాద్రిలో సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయి. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. యాదాద్రిలో జరిపే నిత్యపూజల్లో మార్పులు చేస్తున్నట్లు ఆలయ ఈవో గీత తెలిపారు. ఈ నెల 26 నుంచి మార్చి 7 వ తేదీ వరకు శాశ్వత, మొక్కు కల్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, సుదర్శన నరసింహ హోమాలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. భక్తులు సహకరించాలని కోరారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలి

ఈ ప్రాంతంపై చిన్నచూపు తగదు

24గంటల దీక్ష చేపట్టిన ఎంపి కోమటిరెడ్డి

సిద్దిపేట,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): చేర్యాల మున్సిపాలిటీ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేర్యాల పాత బస్టాండ్ వద్ద భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాహారదీక్ష చేపట్టారు. మంగళవారం ఉదయం జిల్లాకు చేరుకుని ఎంపీకి చేర్యాల కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం

పలికారు. అక్కడి అంబేద్కర్ విగ్రహానికి పూలవేసి నివాళులర్పించిన అనంతరం ఎంపీ దీక్షను ప్రారంభించారు. కోమటిరెడ్డి దీక్షకు వామపక్ష పార్టీ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, వర్తక ,వాణిజ్య వ్యాపారస్తులు సంఘీభావం తెలిపారు. దీక్షలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి బుధవారంఉదయం 10 గంటల వరకు 24 గంటల పాటు కోమటిరెడ్డి దీక్ష కొనసాగనుంది. చేర్యాలను డివిజన్‌గా మార్చాలని ఆమరణ దీక్ష చేస్తానని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. చేర్యాలను డివిజన్ చేయడంలో కేసీఆర్‌కు చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో చేర్యాల ఉద్యమగడ్డగా పేరుగాంచిందన్నారు. బైరాన్‌పల్లిలో ఒకేరోజు 300మంది బలిదానాలు చేసుకున్నారని పేర్కొన్నారు. మరో ఉద్యమానికి చేర్యాల నుంచి శ్రీకారం చుడతామని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. పట్టణంగా ఎదుగుతున్న చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేసే వరకు తన పోరు కొనసాగుతుందన్నారు. కోమటిరెడ్డి దీక్షకు స్థానిక కాంగ్రెస్ నేతలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు.

సుప్రీం న్యాయమూర్తులకు స్పైస్‌ఫ్లూ

–తక్షణ నివారణ చర్యలకు ఆదేశాలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): స్పైస్ ఫ్లూ కేసులు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల్లో ఆందోళన రేపుతున్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు చెందిన ఆరుగురు జడ్జిలకు ప్రాణాంతక మైన స్పైస్‌ఫ్లూ వైరస్ సోకింది. దీంతో న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బాబ్డేతో అత్యవసరంగా సమావేశమయ్యారు. స్పైస్ ఫ్లూ వ్యాప్తి చెందుతున్న వైనంపై సమీక్ష నిర్వహించారు. దీనిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని జస్టిస్ చంద్రచూడ్ ఒక ప్రకటనల వెల్లడించారు. ఈ విషయంలో అత్యవసర పరిస్థితులలో ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేయాలని భారత ప్రధాన న్యాయమూర్తిని కోరామన్నారు. అలాగే సుప్రీంకోర్టులో పనిచేసే వ్యక్తులపై టీకాలు వేయడానికి సంబంధించి ఆదేశాలు ఇవ్వాలని తాను ప్రధాన న్యాయమూర్తిని కోరినట్లు చెప్పారు. అలాగే ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దుష్యంత్ దేవ్‌తో కూడా సమావేశమయ్యారు.

అనంతరం దేవ్ మాట్లాడాతూ వైరస్ వ్యాప్తిపై బాబ్డే చాలా ఆందోళన వ్యక్తం చేశారని, టీకాలు వేసేందుకు వీలుగా ఒక డిస్పెన్సరీని ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారన్నారు. కాగా కశ్మీర్, బెంగళూరు నగరాల్లో స్పైస్ ఫ్లూ కేసులు నమోదు గాకా, తాజా కేసులతో ఢిల్లీ నగరానికి కూడా విస్తరించాయి. బెంగళూరుకు చెందిన సాప్ ఇండియా సంస్థ తన ఉద్యోగుల్లో ఇద్దరికి హెచ్1ఎన్1 పాజిటివ్ రావడంతో ముందు జాగ్రత్త చర్యగా అన్ని కార్యాలయాలను శుభ్రపరిచేందుకు మూసివేసింది. ఉద్యోగులను వర్క్ ఫ్రమ్ హోం చేయాల్సిందిగా సూచించిన సంగతి తెలిసిందే

టెన్త్ పరీక్షల్లో నంబర్‌వన్‌గా నిలవాలి

–ధృడవిశ్వాసంతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే

యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ఈ ప్రాంత విద్యార్థులు రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలువాలని, రాబోయే పదో తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి దృఢవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. వివిధ మండలాల్లో పదిపరీక్షలు రాసే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తమ స్టబెక్టులన్నీ చాలా ఇష్టంతో.. ఎంతో ఆసక్తి, ఏకాగ్రతతో చదువుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వారి భవిష్యత్తు చుక్కాణిగా నిలిచేందుకు కావాల్సిన పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు మంచి ప్రణాళికను తయారు చేసుకుని, తప్పకుండా అనుసరించాలని సూచించారు. పరీక్ష సమయంలో భయం, ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో పరీక్షలకు హాజరు కావాలని చెప్పారు. క్రమబద్ధమైన ప్రణాళిక తయారు చేసుకుని అనుసరించా లని తెలిపారు. ప్రతిరోజు ఏదైతే నేర్చుకున్నారో రోజూ క్రమం తప్పకుండా.. మళ్లీ దాన్నే రివైజ్ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తమ జ్ఞాపకశక్తిపై నమ్మకం కలిగి ఉండాలని చెప్పారు.

ఆర్టిఐ కమిషనర్‌గా కట్టా ప్రమాణం

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కమిషనర్‌గా నమస్తే తెలంగాణ మాజీ సంపాదకులు కట్టా శేఖర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. కట్టా శేఖర్ రెడ్డితో పాటు టీ న్యూస్ మాజీ సీఈవో మైడ నారాయణరెడ్డి, విద్యార్థి నాయకుడు గుగులోత్ శంకర్‌నాయక్, సోషల్ వర్కర్లు సయ్యద్ ఖలీలుల్లా, డాక్టర్ మహ్మద్ అమీర్ హుస్సేన్‌ను ఆర్టీఐ కమిషనర్లుగా ప్రమాణస్వీకారం చేశారు. మోజాంజాహీ మార్కెట్‌లోని ఆర్టీఐ కార్యాలయంలో ఆర్టీఐ ప్రధాన కమిషనర్ రాజాసదారాం.. వీరిచేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఈ ఐదుగురు కమిషనర్లుగా బాధ్యతలు స్వీకరించారు. కట్టా శేఖర్ రెడ్డి, నారాయణరెడ్డి, గుగులోతు శంకర్ నాయక్, సయ్యద్ ఖలీలుల్లా, మహ్మద్ అమీర్ హుస్సేన్ ను ఆర్టీఐ కమిషనర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీచేసిన విషయం విదితమే. వీరు నేటి నుంచి మూడేండ్లపాటు పదవిలో కొనసాగనున్నారు.

ఢిల్లీ ఆందోళనల వెనక సంఘవిద్రోహులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ):పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా దేశంలో జరుగుతున్న ఆందోళనలు చూస్తుంటే కేవలం రాజకీయం కోసం చేస్తున్న కార్యక్రమాలుగా ఉన్నాయి. కేవలం అధికార బిజెపి లక్ష్యంగా చేస్తున్న ఆందోళనలు దేశ ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయి. అగ్రరాజ్యాధినేత ట్రంప్ పర్యటిస్తున్న సమయంలో కావాలనే అల్లర్లకు దిగుతున్న వారు దేశద్రోహులు తప్ప మరొకరు కాదు. మన దేశ ప్రతిష్టను మంటగలిపే వారు క్షమార్హులు కారు. విదేవాల్లో ఇప్పటికే అనేక రకాల దుష్ప్రచారాలు చేస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. ఇకపోతే ఈ అల్లర్ల వెనక పాక్ మస్తం ఉన్నట్లు ఇటీవలే వెల్లడయ్యింది. పాక్ ప్రోద్బలంతో కొందరు మైనార్టీలను ఉసిగొల్పుతున్నారని అనుమానాలు కూడా ఉన్నాయి. ముస్లిం మైనార్టీలను రెచ్చగొట్టి వారి రాజకీయ పబ్బం గడుపుకునే ఓ కుట్ర తప్ప మరోటి కాదు. దేశంలోని ప్రజలెవరికి సంబంధం లేని పౌరచట్టంపై ఇంతగా ఆందోలన చేయడం వెనక భారీ కుట్ర దాగి ఉందనే భావించాలి. పౌరచట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలతో ఈశాన్య ఢిల్లీ రణరంగాన్ని తలపిస్తున్నది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో జాఫ్రాబాద్, మౌజ్‌పూర్ ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న తీరు క్షమార్హం కాదు. ఇది అకారణంగా చేయిస్తున్న కార్యక్రమంగానే చూడాలి. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఓ పోలీసు హెడ్ కానిస్టేబుల్, మరో ముగ్గురు పౌరులు చనిపోగా, డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారితో పాటు 11 మంది అధికారులకు, 50 మందికి పైగా పౌరులకు గాయాలయిన ఘటన మరింత ఆందోళన కలిగించేదిగా ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పర్యటనలో ఉన్న సమయంలో రాజధానిలో రచ్చ చేయిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి. సంఘవిద్రోహశక్తుల పనిపట్టాలి. అలాంటి వారిని ఏరిపారేయాలి. ఆందోళనకారులు రెండు ఇండ్లతో పాటు ఓ అగ్నిమాపక వాహనానికి నిప్పు పెట్టడంతో పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఇలాంటి ఉద్రిక్త వాతావరణం కావాలని కోరుకుంటున్న వారిని గుర్తించి వారిని బొక్కలో తోయాలి. జాఫ్రాబాద్, మౌజ్‌పూర్ ప్రాంతాల్లో సీఏఏకు వ్యతిరేకంగా, అనుకూలం గా ఆందోళనలు కొనసాగిస్తున్న నిరసనకారుల మధ్య సోమవారం కూడా ఘర్షణలు తలెత్తాయి. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో.. ఆందోళనకారుల్ని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాల్ని ప్రయోగించాల్సి రావడం దురదృష్టకరం. ఈ క్రమంలో నిరసనకారులు రెండు ఇండ్లకు నిప్పు పెట్టారు. దీంతో మంటలను అదుపు చేయడానికి పోలీసులు అగ్నిమాపక దళానికి సమాచారమిచ్చారు. అయితే, ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక వాహనానికి కూడా నిరసనకారులు నిప్పంటించారు. స్థానికంగా ఉన్న కొన్ని దుకాణాలు, వాహనాలపై దాడులకు పాల్పడ్డారు. ఉద్రిక్తతల నేపథ్యంలో: జాఫ్రాబాద్,మౌజ్‌పూర్–బాబర్‌పూర్ మెట్రోస్టేషన్లను అధికారులు మూసేశారు. మరోవైపు, మౌజ్‌పూర్‌లో నిరసనకారుల్ని అదుపు చేసే క్రమంలో రాళ్లు తగిలి రతన్‌లాల్ అనే హెడ్ కానిస్టేబుల్ తీవ్ర గాయాలపాలయ్యారు. సహచర పోలీసులు అతడిని సమీప దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తుండగా అతను చనిపోయినట్టు అధికారులు తెలిపారు. ఇదే ఘటనలో గాయాలపాలైన మరో ముగ్గురు పౌరులు కూడా చనిపోయినట్టు పేర్కొన్నారు. నిరసనకారుల దాడుల్లో డీసీపీ అమిత్ శర్మతో పాటు 11 మంది పోలీసులకు, మరో 50 మందికి పైగా పౌరులకు గాయాల య్యాయని చెప్పారు. చేతిలో తుపాకీ పట్టుకున్న ఓ నిరసనకారుడు ఢిల్లీ పోలీసుల వైపునకు వస్తూ గాలిలోకి కొన్ని రౌండ్ల కాల్పులు జరిపాడని ఓ అధికారి చెప్పారు. ఇదంతా చూస్తుంటే సినిమాలో లాగా కావాలనే చేస్తున్న పన్నాగంగా కనిపిస్తోంది. కొందరు అమాయకులను రెచ్చగొట్టి ఇలాంటివి ప్రేరేపిస్తున్నారని అర్థం అవుతోంది. ఢిల్లీలో అలజడులు సృష్టించి అగ్రరాజ్యాధినేతకుచికాకు కల్పించేలా చేస్తున్నా ప్రయత్నంగానే

చూడాలి. అమెరికా అధ్యక్షుడి పర్యటన సందర్భంలోనే ఈ అల్లర్లు సాగడం వెనక ఉన్న కుట్రలను ఛేదించాలి. పౌరసత్వ చట్టం కేవలం కొన్ని దేశాల నుంచి వచ్చిన పౌరులకు ఉద్దేశించినదే అయినా కావాలనే రెచ్చొగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే యత్నాల్లో రాజకీయ పార్టీలు ఉన్నాయి. భజన్‌పుర–యమునా విహార్ సరిహద్దు ప్రాంతంలోని ఓ పెట్రోల్ బంకు, రెండు పాఠశాల బస్సులకు నిరసనకారులు నిప్పు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. ఉద్రిక్త ఘటనల నేపథ్యంలో ఈశాన్య ఢిల్లీ జిల్లా వ్యాప్తంగా మంగళ వారం అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మంగళవారం నిర్వహించే అన్ని బోర్డు పరీక్షలను వాయిదా వేసారు. కాగా సీఏఏను కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 500 మందికి పైగా నిరసన కారులు జాఫ్రాబాద్ మెట్రోస్టేషన్ సమీపంలో ఆందోళన ప్రదర్శనలు చేపట్టారు. మహిళలు ఎక్కువగా పాల్గొన్న ఈ నిరసన ప్రదర్శనను వ్యతిరేకిస్తూ.. బీజేపీ నేత కపిల్ మిశ్రా నేతృత్వంలో సీఏఏకు మద్దతుగా మరో వర్గం ఆదివారం మౌజ్‌పూర్‌లో ర్యాలీ తీయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణలు తలెత్తాయి. హింసను చేతుల్లోకి తసీఉకునేలా చేస్తున్న ఆందోళనలను ఉపేక్షించరాదు. వారు ఎవరైనా కఠినంగా అణిచి వేయాల్సిందే. దేశప్రతిష్టను దిగజార్చే కుట్రదారులను మట్టుబెట్టాలి. ఇలాంటి ఆందోళనలకు జవబోమని కఠిన హెచ్చరికలు జారీచేయాలి. సంఘవ్యతిరేక శక్తులను గుర్తించి వారిని చెరసాలలో వేయాలి. అప్పుడే అ÷–లర్లను అదుపుచేయగలం. ఉద్దేశ్య పూర్వకంగా చేస్తున్న వారిని, ప్రేపిస్తున్న వారిని ఊరికే వదలరాదు.

పటిష్ట విదేశాంగ విధానంలో భారత్

గతంకన్నా మరింత ధృడంగా సంబంధాలు

మోడీతో ప్రపంచంలో పెరిగిన భారత్ అనుకూల బంధం

ట్రంప్ రాకతో మరింత ఇనుమడించనున్న గౌరవం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): మోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. గత ఆరేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురించి చర్చించుకునేలా చేశారు. విదేవాంగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నమస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారత దేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి క్లళెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని, మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారాలను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణామాలు మోదీకి అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు ఆయనకు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ఇకపోతే తాజాగా భారత్‌లో ట్రంప్ పర్యటన అంతర్జాతీయంగా భారత్ ప్రాధాన్యత పెరిగిందనడానికి సంకేతంగా నిలుస్తుంద నడంలో సందేహం లేదు. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినా, భారత్‌లో ట్రంప్ పర్యటించినా ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య స్నేహ సంబంధాలు, భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి. ఉగ్రవాదం, ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం, ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నారు. ఇదిలావుంటే ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌లో రెండు రోజుల పాటు పర్యటించడం మన ఉభయ దేశాల సంబంధాలలో ఒక నూతన అధ్యాయానికి నాందిగా భావించాలి. గతంలో అమెరికా అధ్యక్షులు అనేకులు ఇండియాకు వచ్చినా ట్రంప్‌కు లభించిన పబ్లిసిటీ కానీ, ఆతిథ్యం కాని లభించలేదు. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్ధంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెనికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సంద హం లేదు. అమెరికా జనాభాలో ఒక శాత ంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. మరింతమ ందికి అమెరికా వెళ్లేందుకు వీసా నిబంధ నలు సడలాలని సగటు భారతీయులు కోరుకుంటున్నారు. అమెరికాలో అణు ఇంధన రంగం నుంచి కమ్యూనికేషన్, ఆరోగ్య రంగాల్లో భారతీయులే కీలక పాత్ర పోషిస్తుండడం మనకు గర్వకారణం. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్ భారత్‌లో జరుపుతున్న పర్యటన అంతర్జాతీయంగా భారత్ శక్తి, ప్రాధాన్యత పెరిగిందనడానికి సంకేతంగా నిలుస్తుంది. రానున్న కాలంలో అంతర్జాతీయ వేదికలపై భారత్ నిర్వహించబోయే కీలక పాత్రకు ఈ పర్యటన కొత్త ఊపునిస్తుంది. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ నేపథ్యంలో ఆధునిక కాలానికి సంబంధించిన సవాళ్లను 5జీ టెక్నాలజీ ద్వారా ఎదుర్కొనేందుకు భారత్ సంసిద్ధమవుతున్నది. టెక్నాలజీ రంగంలో అమెరికాకు సాటి రాగలిగిన దేశం లేదని మనకు తెలుసు. పసిఫిక్ మహా సముద్రంలో ఇరు దేశాల నౌకాదళ విన్యాసాలు, ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ కూడా మన రక్షణ పాటవం పెరిగేందుకు దోహదం చేస్తాయనడంలో సందేహం లేదు.

కందులు కొనండి ప్లీజ్- రైతుల ఆందోళన

రంగారెడ్డి,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): కందులను అమ్ముకునేందుకు మార్కెట్‌కు వచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని.. దళారులతో చేతులు కలిపి దందా నిర్వహిస్తున్నారని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ రైతులు ఆరోపించారు. తాము తెచ్చిన కందులను కొనుగోలు చేయమని కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి నర్సింహారెడ్డి కాళ్లు మొక్కారు.

ఈ నేపథ్యంలో ఇన్‌చార్జికి, రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తమ కందులను కొనుగోలు చేయాలన్న డిమాండ్‌తో పట్టణ శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఎదుట పాత జాతీయ రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా చేపట్టారు.

పోలీసులు రైతులను సముదాయించి ధర్నాను విరమింపజేశారు. కాగా ఘటనపై విచారణ చేపడతామని ఐపీఎస్ అధికారి రితిరాజ్ రైతులకు హామీ ఇచ్చారు.

మార్చి 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నారు. ప్రధాన ఆలయ విస్తరణ పనులు జరుగుతుండటంతో ఈ యేడుకూడా బాలాలయం లోనే ఉత్సవాలను నిర్వహిస్తారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 28 వ తేదీన అలంకార వేడుకలను నిర్వహిస్తారు.

మార్చి 3 వ తేదీన ఎదుర్కోలు, మార్చి 4 వ తేదీన తిరుకల్యా

పీఆర్‌సి గడువుతో ఉద్యోగ వర్గాల్లో ఆందోళన

తీవ్రనిరాశతో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు
కనీసం మధ్యంతర భృతి అయినా ప్రకటించాలని వినతి

హైదరాబాద్ ,ఫిబ్రవరి 25(ఆర్ఎన్ఎ): ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో పీఆర్‌సీ ప్రకటనలపై ఉద్యోగులు ఆందోళనగా ఉన్నారు. డిసెంబర్ వరకు పిఆర్‌సిని పొడగించడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే కనీసం మధ్యంతర భృతి ప్రకటించాలని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్‌సీ ఆలస్యం అయిన నేపథ్యంలో కనీసం మధ్యంతర భృతి ప్రకటిస్తుందని ఆశించినా అది నెరవేరలేదు. గత సంవత్సరం జూన్ 2వ తేదీ రాష్ట్ర అవతరణ రోజు, 2018 ఆగస్టు 15న ఐఆర్ ప్రకటన వస్తుందని ఆశించిన ఉద్యోగులు నిరాశ చెందారు. అప్పుల రాష్ట్రంగా మొదలైన ఆంధ్రప్రదేశ్‌లో 27 శాతం ఐఆర్ ప్రకటించగా మిగులు బ్జడెట్‌తో ప్రారంభమైన రాష్ట్రంలో ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు అసంతృప్తిగా ఉన్నారు. 2018 మే 16న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో పీఆర్‌సీతో సహా, పలు సమస్యలపై ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారు. తెలంగాణ మొదటి పీఆర్‌సీ గత పీఆర్‌సీలా కాకుండా త్వరగా నివేదిక తెప్పించి మెరుగైన ఫిట్‌మెంట్‌తో 11వ పీఆర్‌సీ అమలు చేస్తామని చెప్పారు. కాగా తాజాగా పీఆర్‌సీ నివేదికను ఈ యేడాది డిసెంబరు వరకు పొడిగించారు. పీఆర్‌సీ వాయిదాలతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కనీసం ఐఆర్ అయినా ఇవ్వాలని వారు కోరుతున్నారు. జూలై 1, 2018 నుంచి అమలు కావలసిన 11వ వేతన సవరణ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నారు. 2018లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిత్తరంజన్ బిస్వాల్ నేతృత్వంలో ఉమామహేశ్వర్ రావు, యండి అలీరఫత్‌లు సభ్యులుగా త్రిసభ్య కమిషన్ వేశారు. ఇప్పటి వరకు కమిషన్‌కు 500 పైగా విజ్ఞప్తులు వచ్చాయి. అన్ని సంఘాలతో చర్చలు జరిపి ఆగస్టు 1వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. కమిషన్ ఏర్పాటై 15 నెలలు కావస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో వేతన సవరణ సమయంలో ఆలస్యం వల్ల ఉద్యోగులు రెండు పీఆర్‌సీలు నష్టపోయారు. 2004లో ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు రాష్ట్ర బ్జడెట్‌లో 38 శాతం ఉండగా ప్రస్తుతం దీని వాటా 55 శాతానికి చేరిందని లెక్కలు చెబుతున్నాయి.

రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ యేడాది ఫిబ్రవరి చివరి వారంలో పీఆర్‌సీ ప్రకటిస్తామని చెప్పి ప్రభుత్వం డిసెంబర్ 31 వరకు సాగిస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. పీఆర్‌సీ ఏర్పాటు చేసినప్పుడు నెల రోజుల్లోనే అమలు చేస్తామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు ఆచరణకు నోచుకోలేదు. పలుమార్లు పీఆర్‌సీ గడువులు పెంచుతూ తీవ్ర నిరుత్సాహానికి గురి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉమ్మడి రాష్ట్రంలో రెండు పీఆర్‌సీలు నష్టపోయారు. 2018 మే నెల 16న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. త్వరగా పీఆర్‌సీ నివేదిక తెప్పించుకుని అమలు చేయాలి లేదా మధ్యంతర భృతినైనా ప్రకటించాలి. దీనిపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ ఆధ్వర్యంలో మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో పలు ఆందోళన కార్యక్రమాలు చేశారు. ప్రభుత్వ కార్యాకలాపాలన్ని సజావుగా సాగడానికి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల మీద కక్ష సాధింపు చర్యలో భాగంగానే పీఆర్‌సీని పొడిగించారని భావిస్తున్నాం. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పీఆర్‌సీని పొడిగిస్తూ పోతుంటే ఏపీ ఉద్యోగులు మాత్రం ఇప్పటికే 27 శాతం ఐఆర్‌తో వేతనం పొందుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వం ఎలా అవుతుందో సీఎం ఆలోచించుకోవాలని అంటున్నారు. పీఆర్‌సీ గడువును డిసెంబర్ దాకా పొడిగించడం దారుణం అంటున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదించాల్సి ఉండేది. ఆర్థిక పరిస్థితి వివరించి ఐఆర్ ప్రకటిస్తే ఉద్యోగులు అర్థం చేసుకునేవారు. 40 శాతం పీఆర్‌సీ అడుగు తున్నాం. ఆర్థిక మాంద్యం వివరించి ఐఆర్ ప్రకటించి పీఆర్‌సీ గడువు పెంచితే బాగుండేది. ప్రస్తుతం వెంటనే పీఆర్‌సి ప్రకటించి అమలు చేయాలి. లేదంటే తక్షణమే ఐఆర్ 33 శాతం అమలు చేయాలన్నారు. గతంలో ఎప్పుడు ఇంత జాప్యం జరుగలేదు. పెరిగిన గడువుతో రెండున్నర సంవత్సరాలు కావస్తోంది. సంఘాలతో చర్చించి ఆర్థిక పరిస్థితి వివరించి నేరుగా ఫిట్‌మెంట్ ప్రకటించాలి. ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా పీఆర్‌సీ పొడిగించడం సమంజసం కాదు. పీఆర్‌సీ ప్రకటించడం వల్ల ఉద్యోగుల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది. ఇది ప్రభుత్వానికి ఎంతో దోహదం చేస్తుందే తప్ప నష్టం జరుగదన్న భావన వ్యక్తం చేస్తున్నారు.

ఏప్రిల్ నుంచి కొత్త పెన్షన్లు : మంత్రి హరీశ్‌రావు

సంగారెడ్డి, ఫిబ్రవరి 25 (నేటినిజం ప్రతినిది): రాష్ట్రంలో 57 ఏళ్లు నిండిన వారందరికీ ఏప్రిల్ నుంచి కొత్త పెన్షన్లు ఇవ్వనున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని 16వ వార్డులో జరిగిన పట్టణప్రగతి కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, కలెక్టర్ హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ మాట్లాడుతూ.. 6 నెలల్లో సదాశివపేటలో నీటి సమస్యలేకుండా చూస్తామని తెలిపారు. కొత్తగా వచ్చిన మున్సిపల్ చట్టం ప్రజలకు భరోసా ఇస్తుందన్నారు. మున్సిపల్ చట్టంతో పారదర్శకత పెరుగుతుందన్నారు. 75 గజాలలోపు ఇల్లు కట్టాలంటే రూపాయి ఫీజు కడితే చాలన్నారు. అదే 250 గంజాలలోపు ఇల్లు కడితే సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇస్తే చాలన్నారు. పట్టణాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రతి మున్సిపాలిటీకి ఉన్నతాధికారిని నియమించినట్లు తెలిపారు.

గ్రీన్ ఛాలెంజ్‌లో పాల్గొన్న సింక్రోని ఇండియా కార్పొరేట్ హెడ్

హైదరాబాద్,ఫిబ్రవరి 25 : రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం ఉద్ధృతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో సింక్రోని ఇండియా కార్పొరేట్ హెడ్ వెంకట్ టంకశాల పాల్గొని, కొండాపూర్‌లోని టెంపుల్ పార్కులో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమములో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వెంకట్ టంకశాల పిలుపునిచ్చారు. దేవరాజన్ దివ్య, సంధ్యారాణి కానేగంటి, మయూర్ పట్నాల, సూజీ బూర్లకు గ్రీన్ ఛాలెంజ్ విసిరారు వెంకట్.

చైనాకు వైద్య పరికరాల ఎగుమతులపై భారత్ ఆంక్షలు

-సరఫరా తగ్గడం వల్లే ఈ నిర్ణయం - విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): చైనాకు వైద్య పరికరాల ఎగుమతులపై భారత్ ఆంక్షలు విధించింది.

దేశంలో వాటి సరఫరా డిమాండ్‌కు తగినట్లుగా లేనందున ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిపింది. అంతే కాకుండా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సూచనల మేరకు కరోనా (కొవిడ్ -19) వైరస్‌పై అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు వెల్లడించింది. కొన్ని రకాల వైద్య పరికరాల ఎగుమతులపై భారత్ ఆంక్షలు విధించడంపై చైనా విదేశీ వ్యవహారాల వ్యాఖ్యానించిన నేపథ్యంలో భారత్ స్పందించింది.

ప్రస్తుతం దేశంలో నెలకొన్న అత్యవసర పరిస్థుతల దృష్ట్యా భారత్ చైనాకు అవసరమైన వైద్య పరికరాలను అందిస్తుందని ఆశిస్తున్నాం. త్వరలోనే ఇరుదేశాల మధ్య దీనికి సంబంధించి సహకార వాణిజ్యం ప్రారంభం కావాలని కోరుకుంటున్నాం" అని చైనా రాయబార కార్యలయ ప్రతినిధి జీ రాంగ్ అన్నారు. కొవిడ్ కారణంగా చైనాపై ప్రయాణ, వ్యాపార పరమైన ఆంక్షలను డబ్ల్యూహెచ్‌వో తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని జీ రాంగ్ ఈసందర్భంగా గుర్తుచేశారు. తాజాగా దీనిపై భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రవీశ్ కుమార్ స్పందించారు. "భారత్‌లో పలు రకాల వైద్య పరికరాల సరఫరా తక్కువగా ఉన్నందున చైనాకు వాటి ఎగుమతులపై ఆంక్షలు విధించాం.

భారత్‌లో జనాభా అధికం. బాధ్యత గల దేశంగా కొవిడ్ వ్యాపించకుండా నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అలా కాకుంటే ఈ వైరస్ మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. అయితే చైనా అవసరాల దృష్ట్యా కొన్ని రకాల పరికరాల ఎగుమతులకు అనుమతించాం అని తెలిపారు. ఈ నెల మొదటి వారంలో ప్రధాని నరేంద్ర మోడీ చైనాకు అవసరమైన వైద్య సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్ పింగ్‌కు లేఖ రాశారు. ఈ మేరకు వైద్య సామగ్రిగా ఉన్న ఓ సహాయక విమానాన్ని వుహాన్ నగరానికి పంపుతామని భారత ప్రభుత్వం ప్రకటన చేసింది. అదే విమానంలో చైనాలో ఉన్న భారతీయులను స్వదేశానికి తీసుకురావాలని యోచించింది. అయితే ఇందుకు చైనా ఇంకా అనుమతి ఇవ్వకపోవడం గమనార్హం. కొవిడ్ ప్రభావం కారణంగా భారత్ చైనాకు విమాన సర్వీసులను నిలిపివేసింది. కొద్ది రోజుల క్రితం వుహాన్‌కు ప్రత్యేక విమానాన్ని పంపి 640 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చింది. తాజాగా వుహాన్‌లో చిక్కుకున్న మరికొంత మంది భారతీయులను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది.

పట్టణాలను ప్రగతి కేంద్రాలుగా చేద్దాం

-పరిశుభ్ర నగరాల కోసం పనిచేయాలి: ఇంద్ర

ఆసిఫాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నపట్టణ ప్రగతిలో ప్రజల భాగస్వామ్యంతోనే పచ్చదనం-పరిశుభ్రత విజయవంతమవుతుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రగతి సమీక్షా సమావేశంలో పాల్గొని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసియార్ మార్గదర్శనంలో ప్లలె,పట్టణ ప్రగతి కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయన్నారు. పట్టణ ప్రగతి లో ప్రజల భాగస్వామ్యం కీలకమని, మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వార్డుకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లో చేపట్టనున్న పనులను ఎప్పటికప్పుడు సమీక్షించుకొని, ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం నిర్దేశిరచిన పనులను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. హరితహారం, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. శ్మశానవాటికలు, పార్కుల ఏర్పాటు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేరు కోణప్ప, జడ్పీ చైర్ పర్సన్ కోవా లక్ష్మి, ఆసిఫాబాద్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా , తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షల కాలం ఇది

ఉన్నత విద్యకు వెళ్లాలంటే శిక్షణ తప్పనిసరి
సబ్జెక్టుపై పట్టు సాధిస్తేనే సీటు సాధ్యం

హైదరాబాద్,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత విద్య కోర్సులను ఉత్తమ విద్యాసంస్థల్లో చదివితేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. అందుకే చాలా మంది అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదువుకోవాలని పాఠశాల స్థాయి నుంచే కలలు కంటారు. వీటిని నిజం చేసుకోవాలంటే ఏదో ఒక పోటీ పరీక్షలో ఉన్నతమైన ర్యాంకు సాధించక తప్పదు. కొన్ని రోజుల తేడాతో అనేక పరీక్షలన్నీ వేసవి కాలంలో ఒకేసారి ఉంటాయి. ముందస్తు ప్రణాళికలు లేకుంటే విద్యార్థులు మంచి మార్కులు సాధించడం కష్టంగా మారుతుందని నిపుణులు అంటున్నారు. ఇప్పటికే అనేక సెట్‌లకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల య్యాయి. వీటిలో దేనికి సన్నద్ధం కావాలో విద్యార్థులు ముందుగా నిర్ణయించుకోవాలి. పదో తరగతి వారికి పాలిటెక్నిక్, టీఎస్ ఆర్‌జేసీ, ఇంటర్ పూర్తి చేసిన వారికి ఎంసెట్, లాసెట్ తదితర పరీక్షలు ఉండగా డిగ్రీ వారికి ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, ఓయూ, కేయూ సెట్, కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సెట్, బీటెక్, బీ ఫార్మసీ పూర్తి చేసిన వారికి పీజీఈసెట్ తదితర పోటీ పరీక్షలుంటాయి. ఇంటర్‌తో యూజీడీపీఈడీ (అండర్‌గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్), డిగ్రీ పట్టాతో బీపీఎడ్ కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. దీని కోసం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ అప్లికేషన్లు ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 13వ తేదీతో గడువు ముగియనుంది. అపరాధ రుసుము రూ.500తో ఏప్రిల్ 24వరకు, రూ.రెండు వేలతో ఏప్రిల్ 29వరకు ఫీజు చెల్లించవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని మే 13 నుంచి నిర్వహించే ఫిజికల్ టెస్టుకు హాజరుకావాల్సి ఉంటుంది. న్యాయశాస్త్రంలో ఆసక్తి ఉన్న వారు చేసే లాసెట్ అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రంలోని లా కళాశాలల్లో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సులో ప్రవేశాలకు సంబంధించిన లాసెట్, పీజీ లాసెట్ షెడ్యూల్ విడుదలైంది. మార్చి 2న నోటిఫికేషన్ జారీ చేస్తారు. మార్చి 6 నుంచి ఏప్రిల్ 4వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తారు. పరీక్ష ఫీజును ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.800, ఇతరకులకు రూ.వెయ్యిగా నిర్ణయించారు. పరీక్షను మే 27న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. జూన్ 10న ర్యాంకులను కూడా వెల్లడించనున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌ను ఈ ఏడాది ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. దీని కోసం వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో మార్చి 12వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆలస్య రుసుముతో మే 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు హాల్‌టికెట్లను మే 20 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే28 నుంచి 31వరకు పరీక్షను నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. టీఎస్ ఎంసెట్ నోటిఫికేషన్‌ను జేఎన్‌టీయూహ విడుదల చేసింది. ఇంజినీరింగ్, మెడికల్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌కు ఇంటర్ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులు. ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 21 నుంచి మార్చి 30వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ బేస్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్ అభ్యర్థులకు మే 4, 5, 7 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు కంప్యూటర్ బేస్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు దరఖాస్తు ఫీజు రూ.400గా నిర్ణయించగా, ఇతరులు రూ.800తో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అగ్రికల్చర్ మెడికల్ అభ్యర్థులకు మే 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించ నున్నారు. ఇతర వివరాల కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎంబీఏ, ఎంసీఏ చేయడానికి నిర్వహించే ఐసెట్ షెడ్యూల్‌ను కూడా అధికారులు విడుదల చేశారు. దీని కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐసెట్ ప్రవేశ పరీక్షలను మే 20, 21తేదీల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈనెల చివరి వారంలో నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను మే మొదటి వారం నుంచి స్వీకరించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమతిలేని ఆస్పత్రులపై కఠిన చర్యలు

సర్కార్ దవాఖానాల్లో సత్వర వైద్యానికి ఏర్పాట్లు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 25(ఆర్ఎన్ఎ): జిల్లాలో అనుమతులు లేని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకుంటామని డీఎంఅండ్ హెచ్‌వో సుధాకర్‌లాల్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విధుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. రోగుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వెంటనే విధులనుంచి తొలగిస్తామని కూడా హెచ్చరించారు. కొందరు ఆర్ఎంపీ వైద్యులు ఎంబీబీఎస్ వైద్యుల పేరుతో అనుమతులు పొంది, అర్హత లేకున్నా అన్నిరకాల వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, జేబులను ఖాళీ చేస్తున్నారు. ప్రైవేటు వైద్యులపై నిఘా పెట్టి దోపిడీని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఇదే సమయంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. దీంతో పాటు వైద్యులు ప్రైవేటు ఆసుపత్రులను నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నిర్లక్ష్యం వహిస్తుండ డంతో ప్రభుత్వ వైద్యం రోగులకు అందని ద్రాక్షగా మారింది. కింది స్థాయి సిబ్బంది రోగుల వద్ద చేతివాటం ప్రదర్శిస్తుండడం, ఆసుపత్రుల్లో సరైన మందులు లేక పోవడంతో రోగులు ప్రైవేటు వైద్యం వైపు పరుగులు తీస్తున్నారు. డబ్బులు ఖర్చు అయినా వైద్యులు తక్షణం స్పందిస్తారన్న భావనుంది. ప్రైవేటు ఆసుపత్రుల కు వెళుతున్న సామాన్యుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు సరైన వైద్యం అందక పోవడంతో ప్రైవేటు వైపు రోగులు మొగ్గ చూపుతున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రజలనుంచి డబ్బులు గుంజేందుకు అవసరం లేని టెస్టులకు తెరలేపుతూ, రోగుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తామని చెపుతున్న వైద్యులు ఉంటే సిబ్బంది ఉండరు... సిబ్బంది ఉంటే వైద్యులు ఉండరు. ఇద్దరూ ఉంటే మందులు ఉండవన్నట్లు ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఒక ఏరియా ఆసుపత్రితో పాటు నాలుగు కమ్యూనిటీ ఆసుపత్రులు, 24 పీహెచ్‌సీలు ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 67మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 52మంది వైద్యులు ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 4వేలకు పైగా రోగులు వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్తున్నట్లు అధికార గణాంకాలు చెప్పుతున్నాయి. ఇదిలా ఉంటే జిల్లాలో 48 ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నట్లు అధికారులు చెప్పుతున్నా.. అంతకు మూడు రెట్లు ఆసుపత్రులు ఉన్నట్లు అనధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రతి నెలలో ప్రైవేటు ఆసుపత్రుల్లో నార్మల్ కాన్పులతో పాటు సీజెరియన్ ఆపరేషన్లు 360కి పైగా జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆసుపత్రులు జిల్లా వ్యాప్తంగా 48 ఉన్నట్లు ప్రభుత్వ అధికారులు చెప్పుతున్న లెక్కకు మించి ఆసుపత్రులు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రైవేటు ఆసుపత్రి ప్రభుత్వ అనుమతి పొందాలంటే ఎంబీబీఎస్ చేసిన డాక్టర్ కచ్చితంగా ఉండాలి. కానీ ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులు చేరితే జేబులు చిల్లు పడేలా అవసరం లేకున్నా రకరకాల వైద్య పరీక్షలు చేసుకోవాలని వైద్యులు సూచిస్తుండడంతో ఒక దశలో రోగులు ఆందోళనకు గురౌతున్నారు. సాధారణ జ్వరంతో వెళ్లిన రోగికి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, షుగర్, బీపీ పేరుతో టెస్టులు చేసి వేలకు వేలు డబ్బులు దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన పట్టణ ప్రగతిలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే కోనేరు కోణప్ప, జడ్పీ చైర్ పర్సన్ కోవా లక్ష్మి, ఆసిఫాబాద్ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉన్నారు.

స్టాక్ మార్కెట్లపై కరోనా ఎఫెక్ట్

భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు

ముంబై,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ప్రారంభమై, అంతే భారీ నష్టాల్లో ముగిశాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 363.19 (0.88?) పాయింట్లు దిగజారి 40,806.93 వద్ద, నిఫ్టీ 115.80 (0.96?) పాయింట్లు పడిపోయి 11,965.05 వద్ద ట్రేడ్ అయింది. నిఫ్టీ 12,000 దిగువన, సెన్సెక్స్ 40వేల మార్క్‌కు పడిపోవడం గమనార్హం. సాయంత్రానికి మార్కెట్లు కుప్పకూలాయి. మార్కెట్ క్లోజింగ్ సమయానికి సెన్సెక్స్ ఏకంగా 807 పాయింట్లు నష్టపోయి 40,363, నిఫ్టీ 251 పాయింట్లణ కోల్పోయి 11,829 వద్ద ముగిసింది. ఐటీ షేర్లు మినహా దాదాపు అన్ని షేర్లు నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి.

చైనా వెలుపల కరోనా వైరస్ కేసులు పెరుగుతుండటంతో మార్కెట్లు నష్టాల్లో క్లోజ్ అయ్యాయి. మధ్యాహ్నం సమయంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. నెస్ట్లే, బజాజ్ ఆటో, హిందూస్తాన్ యూనీలీవర్, హెచ్‌సీఎల్ టెక్, ఏషియన్ పేయింట్స్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఎస్బీఐ, భారతీ ఎయిర్‌టెల్, ఎల్ అండ్ టీ, కొటక్ బ్యాంకు, పవర్ గ్రిట్, రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్, మారుతీ, ఐసీఐసీఐ బ్యాంకు, అల్ట్రా టెక్ సిమెంట్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంకు, ఓఎన్జీసీ, హీరో మోటో కార్ప్, బజాజ్ ఫిన్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్ నష్టాలను చవిచూశాయి.

రూపాయి ఏడు వారాల కనిష్టానికి పడిపోవడంతో ఐటీ షేర్లు భారీ లాభాల్లో ట్రేడ్ అయ్యాయి. ఇన్ఫోసిస్, టాటా ఎల్బీ, టెక్ మహీంద్రా షేర్లు 1 శాతం నుండి 1.5 శాతం వరకు లాభపడ్డాయి. ఆ తర్వాత టీసీఎస్ 0.42 శాతం, విప్రో 0.2 శాతం లాభపడ్డాయి.సోమవారం ఉదయం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం 24 పైసలు క్షీణించి 71.89 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. అంతకుముందు రోజు 71.65 వద్ద క్లోజ్ అయింది. అంతకుముందు వారం 71.36 పైసల వద్ద క్లోజ్ కాగా, గత వారం 71.65 వద్ద క్లోజ్ అయింది. చైనా కరోనా వైరస్ భారత కరన్సీని వెంటాడుతోంది. ఈ కారణంగా సోమవారం నాటి ప్రారంభ ట్రేడింగ్‌లో క్షీణించింది.

ఆ తర్వాత కాసేపటికి ముడి చమురు ధరలు పడిపోవడంతో ఇన్వెస్టర్ల అమ్మకాలతో దాదాపు 30 పైసలు పడిపోయి 71.94కు చేరుకుంది. ముడి చమురు ఫ్యూచర్స్ 2.51 శాతం పడిపోయి బ్యారెల్‌కు 57.03 డాలర్లకు చేరుకుంది. కరోనా వైరస్ ఆర్థికవ్యవస్థలపై ప్రభావం చూపుతుందనే ఆందోళనల నేపథ్యంలో ముడిచమురు ధరలు దాదాపు మూడు శాతం తగ్గా

పట్టణాల రూపురేఖలు మార్చేందుకు పట్టణ ప్రగతి

తడిపొడి చెత్తను వేరు చేసి పంపాలి
ఇళ్లముందు చెత్త వేస్తే మంచిది కాదు
ప్లాస్టిక్ వాడకాలకు ప్రజలు దూరంగా ఉండాలి
సంగారెడ్డిలో పట్టణ ప్రగతిలో పాల్గొన్న మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి,ఫిబ్రవరి24(నేటినిజం ప్రతినిది): పట్టణాల రూపు రేఖలు మార్చాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి ప్రారంభించారని మంత్రి హరీస్ రావు అన్నారు. దశల వారీగా మున్సిపాలిటీ రూపు మార్చుకుందామని పిలుపునిచ్చారు. మీ ప్రాధాన్యతలేంటో చెప్పండి.. ఆ మేరకు అభివృద్ధి చేసుకుందాం. కొత్త మున్సిపల్ చట్టం ప్రజలకు హక్కులను, బాధ్యతలను అప్పగించింది. పారదర్శకత, జవాబు దారీతనం కోసం ఈ చట్టాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ఆర్థిక మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. సంగారెడ్డి మున్సిపాలిటీ 8వ వార్డులోని నారయణరెడ్డి కాలనీని సందర్శించారు. వీధివీధి తిరుగుతూ... కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలను చెత్తబండి వస్తూందా లేదా అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. రోజు విడిచి రోజు వస్తోందని... మహిళలు చెప్పడంతో... మంత్రి హరీశ్ రావు.. .మున్సిపల్ కమిషనర్ ను పిలిచి చెత్త సేకరణ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కాలనీలో కరెంటు సమస్యలు ప్రస్తావించడంతో విద్యుత్ శాఖ అధికారులను పిలిచి కాలనీ వాసుల ముందే సమస్యల పరిష్కారనికి కృషి చేయాలని చెప్పారు. 12 ఇళ్ల మీది నుంచి కరెంటు వైర్లు వెళుతున్నాయని ప్రమాదకరంగా ఉందని స్థానికులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సమస్య పరిష్కారించాలని సూచించారు.ఓ ఇంటి ముందు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలను చూసిన మంత్రి ఆ ఇంటి మహిళను పిలిచి ఇలా ప్లాస్టిక్ వేయద్దని, తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఉంచాలని, చెత్త సేకరించే వాహనం వచ్చాక ఇవ్వాలని సూచించారు. తమకు గ్యాస్ సిలిండర్లు లేవని కొందరు మహిళలు చెప్పడంతో ఆర్డీవోను పిలిచి అర్హులైన అందరికీ సిలండర్లు వచ్చేలా చూడాలని మంత్రి హరీశ్ రావు చెప్పారు. మరి కొందరు మహిళలు రేషన్ షాపు డీలర్ రేషన్ సరిగా ఇవ్వడం లేదని మంత్రికి ఫిర్యాదు చేశారు. తమను ఇష్టారీతిన దూషిస్తూ మాట్లాడుతున్నారని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలలో దాదాపు పది రోజుల పాటు రేషన్ సరఫరా చేయాలని ఆ సమయాన్ని తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వోను ఆదేశించారు. దీనిపై విచారణ జరిపించి రేషన్ ఎందుకు ఇవ్వడం లేదో చూడాలన్నారు. అనంతరం మంత్రి హరీశ్ రావు స్మశాన వాటికను పరిశీలించారు. కాలనీ పర్యటన అనంతరం మంత్రి హరీశ్ రావు అక్కడి చెరులు కట్ట మీద కాలనీ వాసులతో సమావేశమయ్యారు. వారితో సమస్యలపై, వారి అవసరాలపై మాట్లాడించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... పల్లె ప్రగతి రెండు దశల్లో జరిగింది. గ్రామాల్లో చాలా మార్పులు ఈ కార్యక్రమం ద్వారా వచ్చాయి. పట్టణాల రూపు రేఖలు మార్చాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రగతి ప్రారంభించారు. దశల వారీగా మున్సిపాలిటీ రూపు మార్చుకుందాం. మీ ప్రాధాన్యతలేంటో చెప్పండి.. ఆ మేరకు అభివృద్ధి చేసుకుందాం. కొత్త మున్సిపల్ చట్టం ప్రజలకు హక్కులను, బాధ్యతలను అప్పగించింది. పారదర్శకత, జవాబు దారీతనం కోసం ఈ చట్టాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఇంటికి అనుమతులు రావాలంటే కష్టం, పేదలు ఇళ్లు కట్టాలంటే ఇబ్బందులు ఉండేవి. అలాంటి వాటిని నివారించేందుకు సీఎం ఈ చట్టాన్ని తెచ్చారు. 75 గజాలలో ఇంటి నిర్మాణానికి 1 రూపాయి కట్టి దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి అనుమతులు అవసరం లేదు. 75 గజాల నుంచి 200 గజాలలో ఇళ్లు కట్టుకోవాలంటే మీరే ఇంటి ఎ÷-లాన్ నిబంధనలకు అనుగుణంగా ఇచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు. నిబంధనలు విరుద్ధంగా కడితే మాత్రం పెద్ద స్థాయిలో జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. ప్రజల్లో మార్పు రావాలంటే చట్టం పట్ల భయం ఉండాలి. చెత్త సమస్య, రేషన్, కరెంటు, పేదలకు ఇళ్లు, మోరీలు బాగు చేయాలని ఇలా పలు సమస్యలు దృష్టికి తెచ్చారు. చెత్త సేకరణ ప్రతీ రోజు జరగాలి. తడి చెత్త, పొడిచెత్త వేర్వేరుగా ఉంచాలి. తడి చెత్తను ప్రతీ రోజు సేకరించేలా చర్య తీసుకుంటాం. పొడి చెత్త వారానికి ఒక సారి తీసుకునేలా చర్య తీసుకుంటాం. ఉదయం పది గంటలకే తడి చెత్త సేకరణ జరుగుతుంది. పొడి చెత్త వేయడానికి మేమే బ్యాగ్స్ సమకూరుస్తాం. పది రోజుల్లో సంగారెడ్డి మున్సిపాలిటికీ ఎన్ని చెత్త సేకరణ బండ్లు కావాలో వాటిని కొనుగోలు చేస్తాం. ఇళ్లు ఎంత ముఖ్యమైనో...గల్లీ అంతే ముఖ్యం..మీ పట్టణం అంతే ముఖ్యమని ఆలోచించండన్నారు. కొత్త మున్సిపల్ చట్టం ప్రజలకు అధికారం ఇచ్చింది. కౌన్సిలర్ పని చేయకపోతే తొలగించే అధికారం కలెక్టర్ కు కట్టబెట్టింది. కౌన్సిలర్లు ఉదయమే...వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలు పరిష్కరించాలి. చెత్త రోడ్ మీద పడ వేస్తే... జరిమానా కూడా ఉంటుంది. తడి చెత్త, పొడ్డి చెత్త వేర్వేరుగా ఇవ్వాల్సిందే. పొడి చెత్త రీసైక్లింగ్ కు వెళుతుంది. తడి చెత్త ఎరువుగా మారుతుంది. ఈ విషయాన్ని గ్రహించాలి. ఎ÷-లాస్టిక్ వందేళ్లయినా పాడవదు. వాటిని కాలువల్లో వేయవద్దు. ఫంక్షన్ హాలు, అంగన్ వాడీ కేంద్రానికి భవనం కావాలని మహిళలు, యువకులు కోరారు. మూడు నెలలు నేను చెప్పినట్లు రోడ్డుపై చెత్త వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇస్తే.... మీరు కోరిన ఫంక్షన్ హాలు, అంగన్ వాడీ భవనానికి కొబ్బరికాయ కొడతా.. స్మశాన వాటికను అభివృద్ధి చేసుకుందాం. దహన సంస్కారానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తాం. పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం. వైకుంఠ రథాలు, ఫ్రీజర్లు అందుబాటులోకి తెస్తాం. ప్రభుత్వ స్థలాలు, ఖాళీ స్థలాల్లోను, మీ ఇంటి ముందు చెట్లను పెంచండి. యువత 300 మొక్కలు నాటి వాటిని బతికిస్తే.... వారికి కానుకగా ఓపెన్ ఎయిర్ జిమ్ ఏర్పాటు చేయిస్తా. ఇళ్ల స్థలాలకు ఓనర్ షిప్ సర్టిఫికెట్ కావాలని అడుగుతున్నారు.2 నెలల్లో జిల్లా కలెక్టర్ ఇళ్ల స్థలాలకు సర్టిఫికెట్ ఇస్తారు. ఎవరీ లంచాలు ఇవ్వద్దు. హక్కులు తెలుసుకోండి....బాధ్యతలు నెరవేర్చండని స్థానికులకు పిలుపునిచ్చారు.

కోతుల బెడద నివారణకు పళ్ల మొక్కల పెంపకం

అటవీ ప్రాంతాల్లో ప్రత్యేకంగా పెంపకం
అడవులవిస్తీరణం కోసం టేకు మొక్కల ఎంపిక

భద్రాద్రి కొత్తగూడెం ,ఫిబ్రవరి25(ఆంఎన్ఎ): కోతుల బెడద నివారించేందుకు అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలు నాటనున్నామని డీఆర్డీఏ పీడీ చెప్పారు. వివిధ రకాల పండ్ల మొక్కలను నాటి గ్రామాల్లో కోతులకు ఆవాసంగా చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. నేరేడు, సీతాఫలం, వెలగ, రేగు, మారేడు వంటి పండ్ల మొక్కలు ఉంటాయని చెప్పారు. అదే విధంగా పెద్ద ఎత్తున టేకు మొక్కలను పెంచుతున్నామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి ప్లాంటింగ్ చేసేందుకు ఏరియాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది మొక్కలు పెంచుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని 479 గ్రామ పంచాయతీలకు గాను ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అటవీ శాఖ ఆధ్వర్యంలో 45 నర్సరీలు పని చేస్తున్నాయని, అటవీ నర్సరీలు ఉన్న గ్రామ పంచాయతీలు మినహాయించి మిగతా పంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కొక్క నర్సరీకి జనాభా, ఇళ్ల సంఖ్య ఆధారంగా 25 వేల నుంచి లక్ష మొక్కలు పెంపకానికి లక్ష్యాలను నిర్దేశిరచినట్లు వివరించారు. అటవీ శాఖకు 40 లక్షలు, గ్రామ పంచాయితీల నుంచి 98 లక్షలు చొప్పున హరితహారం కార్యక్రమానికి మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. నిర్దేశిరచిన లక్ష్యాల్లో 25 శాతం అటవీ పండ్ల మొక్కల పెంపకాన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా హరితహారం, వైకుంఠధామాల నిర్మాణానికి వచ్చే ఏడాదికి అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం వైకుంఠధామాల నిర్మాణాన్ని వేగవంతం చేశామని పేర్కొన్నారు. వీటిలో వైకుంఠధామాల నిర్మాణం శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఒక్కొక్క వైకుంఠధామానికి రూ.10 లక్షలు, చిన్న గ్రామ పంచాయతీలకు రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించి నట్లు తెలిపారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కూడా వైకుంఠధామాలు మంజూరు చేస్తామన్నారు. ఒక్కొక్క వైకుంఠధామం నిర్మాణానికి కనీసం ఎకరం నుంచి అర ఎకరం స్థలం అందుబాటులో ఉంటే నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వైకుంఠధామాల నిర్మాణం కోసం దాతలు కూడా కొన్ని పనుల్లో భాగస్వామ్యం అందించాలని కోరారు. గతంలో వైకుంఠధామాల నిర్మాణంలో సరైన ప్రాధాన్యత లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అశాకర్యాన్ని గుర్తించి నిర్మాణాలకు ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు.

మిషన్ భగీరథలో అడుగడుగునా నిర్లక్ష్యం

వేసవి ముంచుకొస్తున్నా పూర్తికాని పనులు

ఖమ్మం,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): ఫిబ్రవరిలోనే ఎండలు మండుతున్నాయి. మారుమూల గ్రామాల ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భగీరథ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో, నీటిని ఎప్పుడు సరఫరా చేస్తారో అధికారులకే తెలియాలి. ఎక్కడి పైపులైన్లు అక్కడే ఉన్నాయి. చేసిన ఆ కాస్త పనుల్లో లీకేజీలే దర్శనమిస్తున్నాయి. అసంపూర్తిగా ట్యాంకులు కన్పిస్తున్నాయి. కాంట్రాక్టర్లు గడువు మీద గడువు పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వం ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెబుతోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. పనుల్లో వేగం లేక.. పూర్తి చేయాలన్న ఆసక్తీ లేక మిషన్ భగీరథ తీరని వ్యథగా మారింది. జీవనది గోదావరి చెంతనున్నా భద్రాద్రి వాసుల తాగునీటి కష్టాలు తీరడం లేదు. కాలంచెల్లిన వాటి స్థానంలో కొత్త మోటార్లను కొనుగోలు చేస్తామని అధికారులు చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదు. ప్రస్తుతం పట్టణ వాసులకు ప్రతి రోజు అందించాల్సి ఉండగా పట్టణ తాగునీటి పథకం నిర్వహణ మిషన్ భగీరథ పరిధిలోకి రావడంతో పథకం నిర్వహణ సక్రమంగా సాగడం లేదు. దీంతో పట్టణం లోని పలు కాలనీ వాసులకు తాగునీటి సమస్య తలెత్తుతోంది. మిషన్ భగీరథ పరిధిలోకి వచ్చిన అనంతరం అదనంగా ఆరువేల కనెక్షన్లు కొత్తగా ఇచ్చారు. ఈ పద్ధతితో పట్టణంలో ప్రతి కొత్త కనెక్షను ద్వార నిమిషానికి ఐదు లీటర్ల నీరు సరఫరా అవుతోంది. ఈ ఏడాది జనవరిలో మిషన్ భగీరథ మిగిలిన పనులు చేపట్టేందుకు రూ.1.91 కోట్లు మంజూరయ్యాయి. దీంతో 12 కి.మీ. పైపులైన్ల పనులను పూర్తి చేయాల్సి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. వివిధ లైన్లకు కలిపే విధంగా రూపొందించిన మిషన్ భగీరథ పనులు ఎంతో కాలంగా పెండింగ్ లోనే ఉన్నాయి. మిషన్ భగీరథ పథకానికి పుట్టినిల్లు అయిన ఆశ్వాపురం మండలంలోనే పనులు ఆనంపూర్తిగా ఉన్నాయి. మండలంలోని అన్ని గ్రామపంచాయితీల్లో ట్యాంకుల నిర్మాణం పూర్తయినా పైపులైను నిర్మాణాలు పూర్తికాక పోవడంతో శుద్ధజలం సరాఫరా ఎండమావిగా మారింది. మండల కేంద్రమైన ఆశ్వాపురంతో పాటు మొండికుంట, మ్లలెమడుగు, వేములూరు, మనుబోతులగూడెం గ్రామాల్లో 50కిలో మీటర్ల మేర పైపులైను పనులు ఇంకా ప్రారంభం కాలేదు. కొన్ని గ్రామాల్లో పాత పైపులైను ద్వారానే తాగునీటి సరాఫరా జరుగుతున్నా లీకులతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇంటింటికి నల్లాలు సైతం పలు గ్రామాల్లో ఏర్పాటు చేయలేదు. ఏర్పాటు చేసిన చోట నీటికోసం పడిగాపులు కాయల్సిన పరిస్థితి నెలకొంది. సుజాతనగర్ మండలంలో మిషన్ భగీరథ పనులు పూర్తికాక పోవడంతో ఈ ఏడాది వేసవిలో కూడా తాగునీటి కష్టాలు తప్పేటట్లు లేవు. రానున్న 20 రోజుల్లో మిషన్ భగీరథ పనులు పూర్తి చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చెబుతున్నారు. నీలాద్రిపేట, అంగారిగూడెం, అశ్వాపురంపాడు, లిమ్మగూడెం గ్రామాల ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారు. ఇంటింటికి తాగు నీటిని అందించేందుకు పూర్తి స్థాయిలో నల్లాలను కూడా ఏర్పాటు చేయలేదు. ఫిబ్రవరి నెలాఖరు నాటికి నిర్మాణాలను పూర్తి చేసి మార్చిలో ప్రతి ఇంటికి తాగు నీటిని అందిస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ పనులు పూర్తయ్యే పరిస్థితి కన్పించడం లేదు. పలుచోట్ల పైపుల నిర్మాణాల్లో నాణ్యత లోపించడంతో లీకులు కనిపిస్తున్నాయి.

దుమ్ముగూడెం మండలంలోని పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులను కాంట్రాక్టర్లు అసంపూర్తిగా వదిలేశారు. పైపులైన్లు వేసి ఏడాది గడుస్తున్నప్పటికీ చినన్లలబల్లి, తాటివా రిగూడెం, జిన్నెలగూడెం, చింతగుప్ప ప్రాంతాలకు నేటికీ భగీరథ నీరందడం లేదు. ప్రారంభంలో కొద్ది రోజులు మాత్రమే నీటి సరఫరా జరిగింది. ఏడాది క్రితం మొదలైన ప్రధాన రహదారి పనుల్లో భాగంగా పైపులైన్ల సుతవ్వేయడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. పలు గ్రామాల్లో పూర్తిస్థాయిలో ఇంటింటికి నల్లాలు వేయలేదు. కొన్ని చోట్ల సొంత బోర్లు, గ్రామ పంచాయతీ మోటర్ల ద్వారా తాగు నీరందుతోండగా, మిగతా ప్రాంతాల్లో ఎప్పటి లాగానే చేతిబోర్లపై ఆధారపడుతున్నారు. కాగా ప్రధాన పైపులైనులో సైతం తరచూ భారీ లీకేజీలతో ఒక్కోసారి నీటి సరఫరాలో అంతరాయం తలెత్తుతోంది.

పేరుకుపోతున్న ఉపాధిహామీ బకాయిలు

ఉమ్మడి జిల్లాలో 52కోట్ల మేరకు చెల్లింపులు

నల్లగొండ,ఫిబ్రవరి 25(ఆర్ఎన్ఎ): గ్రామీణ ప్రాంతాల్లోని దినసరి కూలీల వలసలను అరికట్టేందుకు అమల్లోకి తెచ్చిన గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో రూ. 52 కోట్లకు పైచిలుకు బకాయిలు పేరుకుపోయాయి. ప్రతి ఏటా సాధారణ రోజుల్లో కంటే వేసవిలో ఉపాధి పథకంలో కూలీల హాజరుశాతం గణనీయంగా నమోదవుతోంది. దీని ఆధారంగా 10నుంచి 15రోజులకోసారి వేతనాల చెల్లిస్తారు. కొంతకాలంగా వేతనాల చెల్లింపుల పక్రియగాడితప్పుతోంది. కూలీ వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నియంత్రించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. సాంకేతిక పద్ధతి ద్వారా జిల్లాల వారీగా ఎప్పటికప్పుడు ఫండ్ ట్రాన్స్ఫర్ఆర్డర్ (ఎఫ్టీవో) నుంచి కేంద్రానికి నివేదిస్తే పబ్లిక్ మేనేజ్మెంట్సిస్టం(పీఎఫ్ఎంఎస్) ద్వారా ఉపాధి కూలీలకు సంబంధించిన బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతాలో వేతనాలు జమచేస్తున్నారు. ఈ విధానంలో ఏర్పడ్డ సాంకేతిక సమస్య, కేంద్రంనుంచి మంజూరైన ఉపాధి నిధులను ప్రభుత్వం సకాలంలో విడుల చేయకపోవడం, అత్యవసర సమయాల్లో ఈజీఎస్ నిధులను ఇతర పథకాలకు మళ్లించడంతో కూలీలకు వేతన ఆగచాట్లు తప్పడం లేదు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల పరిధిలో బకాయి వేతనాలు రూ.52 కోట్లకు పైగా ఉన్నాయి. గత కొద్దినెలలుగా స్తబ్ధుగా కనిపించిన పథకం పనులు నర్సరీల ఏర్పాటు, ఆయకట్టేతర గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుకూలత ఏర్పడ్డ నేపథ్యంలో క్రమంగా కూలీల హాజరుశాతం పుంజుకుంటోంది. అయితే గతేడాది చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు హరితహారం మొక్కల పెంపకం, ఇంకుడుగుంతల నిర్మాణం, వ్యక్తిగత పరుగుదొడ్లు, పశువుల పాకల నిర్మాణం, ఫారంపాండ్లు, చేపల చెరువుల తవ్వకాలు, పండ్లతోటల పెంపకం, సీసీరోడ్లు, వైకుంఠదామాలు, గ్రామపంచాయతీ భవనాలు, వంటగదుల నిర్మాణం తదితర పనులు చే పట్టారు. ఆయా పనులకు హాజరైన కూలీలకు దినసరి వేతనాల చెల్లింపు పక్రియ గతేడాది ఏప్రిల్ మాసం నుంచి స్తంభించింది. దీంతో ఉమ్మడి జిల్లాలో రూ. 52 కోట్లకుపైచిలుకు బకాయిలు పేరుకుపోయాయివేతనాలు నెలల తరబడి పెండింగ్లో ఉండటంతో కూలీ ల్లో నిరుత్సాహం కనిపిస్తోందని సిబ్బంది పేర్కొంటున్నారు. గతంలో 15నుంచి 20 రోజులు వ్యవధిలోనే కూలీల ఖాతాలో డబ్బులు జమ అయ్యేది. ప్రస్తుతం భిన్న పరిస్థితుల ప్రభావంతో ఎక్కువమంది కూలీలు వ్యవసాయ పనులు లేని రోజుల్లో వారం, పదిరోజులు పనులకు హాజరై జాబ్కార్డు అప్డేట్ చేసుకుంటున్నారు. మరోవైపు పద్నాలుగేళ్లుగా ఎన్నో కుటుంబాలు వ్యక్తిగత పథకాల లబ్దికోసం జాబ్కార్డు పొందడంతో గ్రామాల్లో కార్డుల సంఖ్య ఏటేటా పెరుగుతుందని సిబ్బంది చెబుతున్నారు. స్థానికంగా పనులు దొరకని సమయాల్లో ఉపాధిపథకాన్ని ప్రత్యామ్నాయ జీవనోపాధిగా కూలీలు భావిస్తున్నారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు కూలీలతో చేయిస్తున్నప్పటికీ దినసరివేతనాల చెల్లింపులు సకాలంలో పూర్తిచేయడం లేదు. మండుటెండను లెక్కపెట్టకుండా పనులకు హాజరైన కూలీలకు గతేడాది ఏప్రిల్ నుంచి జనవరి వరకు వేతనాల చెల్లింపు పక్రియ స్తంభించింది. వేతనాల కోసం కూలీలు సిబ్బంది, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ ఆర్థికసంవత్సరం ముగింపు దశకు చేరినా వేతన బకాయిల చెల్లింపుల్లో పురోగతి కనిపించడం లేదు. ప్రతేఏటా ఇదే తంతుగా నిధుల కేటాయింపులో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ఉపాధి పనులపై కూలీల్లో నిరాసక్తి కనిపిస్తోంది. రు. గ్రామాల్లో వ్యవసాయ పనులు లభ్యమయ్యే రోజుల్లో రూ.400 నుంచి 600 వరకు దినసరి వేతనం గిట్టుబాటు కావడం వలన కూలీలుఉపాధి పనులకు అంతగా ప్రాధాన్యతనివ్వరు. మొత్తంగా తాజాగా అమల్లోకి తెచ్చిన జీవోతో కొత్త కష్టాలు మెదలై సిబ్బందిలో అభద్రతాభావం కనిపిస్తోంది

సర్వోదయ స్కూల్‌ను సదర్శించిన మెలానియా

ఘనంగా స్వాగతం పలికిన చిన్నారులు
హ్యాపినెస్ క్లాసులను పరిశీలన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి25(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు రోజుల భారత పర్యటన సందర్భంగా ఆయన భార్య, అమెరికా ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ మంగళ వారం ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఢిల్లీలోని సర్వోదయ స్కూల్‌లో 'హ్యాపినెస్ క్లాసు'లను ఆమె పరిశీలించారు.

హైదరాబాద్ హౌజ్‌లో భారత ప్రధాని మోదీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్చలు జరుపు తున్నారు. ఈ సమయంలో మెలానియా ట్రంప్ ఢిల్లీలోని సర్వోదయ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మెలానియాకు సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ పద్ధతిలో బొట్టు పెట్టి మంగళ హారతులతో మెలానియాను స్వాగతం పలికారు. చిన్నారుల స్వాగతానికి మెలానియా మురిసిపోయారు. అనంతరం ఓ తరగతి గదిలోకి వెళ్లిన మెలానియా విద్యార్థులతో ముచ్చటించారు. అక్కడి 'హ్యాపీనెస్ క్లాస్' నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు మహిళా టీచర్లు మెలానియా వెంట ఉన్నారు. టీచర్లు అడిగిన ప్రశ్నలకు చిన్నారులు చక్కగా సమాధానం చెప్పారు. పాటలు, సంగీతం, ఆటలపై తమకు ఉన్న మక్కువను వివరించారు. ఆమె రాక సందర్భంగా స్కూల్‌ను సర్వాంగ్ సుందరంగా తీర్చిదిద్దారు. హ్యాపినెస్ క్లాస్‌రూమ్ విద్యార్థులతో మెలానియా ముచ్చటించారు. మెలానియా సందర్శన నేపథ్యంలో స్కూల్ వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండేళ్ల క్రితం ఢిల్లీ ప్రభుత్వం హ్యాపినెస్ కరిక్యూలమ్‌ను రూపొందించింది. ఈ కరిక్యూలమ్‌ను నర్సరీ నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తారు. అయితే దీని ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, స్వీయ అవగాహనను ఏర్పరచుకోవడంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించేలా పాఠ్యాంశాలు బోధిస్తారు. తీవ్ర ఒత్తిడి ఉన్న సమయాల్లో కూడా తమకు ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించి.. ప్రశాంతత పొందడమే ఈ కరిక్యూలమ్ ఉద్దేశం. హ్యాపినెస్ క్లాస్ రూమ్ ను అమెరికా ప్రథమ మహిళ మెలానియా సందర్శించడం సంతోషకరమైన విషయమని ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ ట్వీట్ చేశారు. టీచర్లు, విద్యార్థులు, ఢిల్లీ ప్రజలకు ఇది గొప్పదినం అని పేర్కొన్నారు. ఎన్నో శతాబ్దాల నుంచి ప్రపంచ దేశాలకు భారత్ ఆధ్యాత్మికను నేర్పింది. ఇక్కడి స్కూళ్ల నుంచి హ్యాపినెస్ పాఠాల సారాంశాన్ని ఆమె తమ స్వదేశానికి తీసుకెళ్లుందని ఆశిస్తున్నానని కేజీవ్రాల్ ట్వీట్లో తెలిపారు.

పట్టణాల్లో ప్రగతి పరుగుపెట్టేనా

సమస్యలు తీర్చాలని ఎదురుచూస్తున్న జనం

గద్వాల,ఫిబ్రవరి 25(ఆర్ఎన్ఎ): జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లో సమస్యలు తాండవం చేస్తున్నాయి. పారిశుధ్య లోపం ప్రధాన సమస్యగా ఉన్నది. రోజుల తరబడి చెత్తాచెదారం తొలగించకపోవడం, మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన మధ్య పట్టణ ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు. దోమలతో సావాసం చేస్తూ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సోమవారం నుంచి చేపట్టినపట్టణ ప్రగతి కార్యక్రమంలో ఈ సమస్యల పరిష్కారానికి కొత్తపాలక వర్గాలు, జిల్లా యంత్రాంగం కృషి చేస్తాయని ఆశగా ఉన్నారు. మునిసిపాలిటీ పరిధిలో వారంరోజుల పాటు తమ తమ పనుల్లో, వ్యాపారాల్లో బీజీగా ఉండే పట్టణ ప్రజలకు ఆహ్లాదం కరువైంది. గద్వాల మునిసిపాలిటీలో తప్ప మిగతా నాలుగు మునిసిపాలిటీల్లో పార్కులు లేవు. మునిసిపాలిటీల్లో వెంచర్లు వెలుస్తున్నా అందులో ప్రభుత్వానికి పదిశాతం స్థలం పార్కు కోసం కేటాయించాలి. అయితే వెంచర్ల నిర్వాహకులు పదిశాతం స్థలాన్ని కూడా వదలడం లేదు. సెలవుదినాల్లో పిల్లలతో కలసి సేద తీరుదామనుకునే పట్టణవాసులుకు పార్కులు లేక ఆహ్లాదం కరువైంది. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలలో శ్మశానవాటికలు, వైకుంఠధామాలు ఆశించిన స్థాయిలో లేవు. సామాజిక వర్గాల శ్మశాన వాటికలు అక్కడక్కడ ఉన్నాయి. నాలుగు మునిసిపాలిటీలో చనిపోయిన వారిని ఎక్కవగా ఖననం చేస్తుంటారు. దీంతో స్థలం కొరత తీవ్రంగా ఉంది. మునిసిపాలిటీ పరిధిలో భూములు ధరలు పెరగడంతో ఈ సమస్య నెలకొందని అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో నాలుగు మునిసిపాలిటీలు ఉన్నాయి. 55 ఏళ్ల క్రితం గద్వాల మునిసిపాలిటీ ఏర్పడగా, పదేళ్ల క్రితం అయిజ, తెలం గాణ రాష్ట్రం ఏర్పడ్డాక కొత్తగా వడ్డేపల్లి, అలంపూర్‌లు మునిసిపాలిటీలుగా ఏర్పాడ్డాయి. ప్రతి మునిసిపాలిటీలో సమస్యలు కొలువుదీరి ఉన్నాయి. ఏ మునిసిపాలిటీ పరిధిలోని చూసినా చెత్తాచెదారం పేరుకపోవడం, మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. కాలనీవాసులు దోమలతో సావాసం చేస్తున్నారు. పందుల స్వైర విహారం చేస్తున్నాయి. గద్వాల మునిసిపా లిటీలో దోమల నివారణకు 6 ఫాగింగ్ మిషన్లు ఉండగా అన్ని చెడిపోయాయి. వాటిని వినియోగించినా పాపాన పోలేదు. అయిజలో పారిశుధ్యం లోపించింది. మురుగు కాలువలను శుభ్రం చేసినా దాఖలాలు లేవు. చెత్తాచెదా రం పేరకుపోవడంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మంచినీటి సరఫరా నుంచి మొదలుకొంటే రహదారుల దుస్థితి, వెలగని వీధి దీపాలు, శుభ్రానికి నోచుకొని రోడ్లు, కాల్వల, క్రీడాప్రాంగణాలు, పబ్లిక్ టాయిలెట్లు ఇలా అన్ని

రకాలు సమస్యలు మునిసిపాలిల్లో నెలకొన్నాయి. మునిసిపాలిటీ పరిధిలోని చాలా కాలనీల్లో రహదారులు అధ్వాసంగా ఉన్నాయి. గుంతలమయమైన రహదారుల్లో వాహనదారులు, పాద చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరి దారుణంగా ఉంటుంది. వీటితో పా టు విస్తరణ కాలనీలు, గ్రామాల్లో కూడా అభివృద్ధి అంటే తెలియని పరిస్థితి నెలకొంది. కాగా, ప్రతి సంవత్సరం మునిసిపాలిటీలకు 13, 14వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఎస్ఎఫ్సీ నిధులు దండిగా వస్తుంటాయి. అయితే ఈ నిధులు పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బ్